



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 16-8-2025 పేజీలు: 21

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### మహిళా సాధికారతే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఉచిత బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి అనగాని




**విశాఖపట్నం, ఆగస్టు 15, రీజనల్ బ్యూరో:** మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసుల ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యం అతిథిగా హాజరైన మంత్రి సత్య ప్రసాద్ మహిళలకు ఉచిత టికెట్లు అందజేసి ఫ్రీ బస్సు సర్వీసులను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళల కోసం ఉచిత బస్సు సర్వీసులను నడపడానికి ఏటా 19 కోట్ల 42 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వెల్లడించారు. అయినప్పటికీ మహిళల సౌకర్యం కోసం ఆ ఖర్చుకు వెనకాడటం లేదని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ఆర్టీసీ బస్సులలో 74 శాతం అంటే 10,187 బస్సులను ఫ్రీ సర్వీసుల కోసం వినియోగిస్తున్నారు అంటే మహిళల పట్ల కూటమి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. పల్లె వెలుగు, అల్ట్రా, ఎక్స్ప్రెస్, మెట్రో, సిటీ ఆర్డినరీ సర్వీసులను మహిళలకు అందుబాటులో ఉంచామని మంత్రి అనగాని (తరువాయి 2వ పేజీలో)

### సమరయోధుల త్యాగాలు

# వృధాకానివ్వద్దు

### స్వాతంత్ర్య దినోత్సవ సభలో మంత్రి సత్యప్రసాద్




**విశాఖపట్నం, ఆగస్టు 15, రీజినల్ బ్యూరో:** మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉన్నామంటే అది స్వాతంత్ర్యసమరయోధుల త్యాగాల ప్రతిఫలమే, వారి త్యాగాలను వృథాకానివ్వకుండా మనదేశఉన్నతికి, రాష్ట్ర అభ్యున్నతికి మనవంతు కృషిచేయాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అనగాని జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మనదేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలాచేయడం మన బాధ్యత అని అన్నారు. పహలగామ్ ఉగ్రదాడి కి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్ర శిబిరాలపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌తో మన దేశ గౌరవాన్ని , దేశ సార్వభౌమత్వ ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో వీరోచితంగా పోరాడి అమరులైన (తరువాయి 2వ పేజీలో)

### జీవీఎంసీలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు ఉద్యోగులతో కలిసి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ 79 వ స్వాత్రంత్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కార్పొరేటర్లు,అధికారులతో కలిసి ముందుగా జీవీఎంసీ కార్యాలయ సమీపాన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ 79వ స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సాధనకు కృషిచేసిన మహాత్ముల త్యాగనిరతిని గుర్తు చేస్తూ వారికి వందనాలను తెలియజేస్తూ సందేశాన్ని అందించారు. ఈ సందేశంలో 2025 స్వాతంత్ర దినోత్సవం (తరువాయి 2వ పేజీలో)



# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభం




హరే కృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. భక్తుల సౌకర్యార్థం ఈ నెల 16,17 తేదీలలో ఎంవిపి కాలనీ లోని గాదిరాజు ప్యాలెస్‌లో జన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం బాలగోపాలుని ఉయ్యాల సేవను ఎంపీ శ్రీ భరత్ ప్రారంభించారు.

## తెర్లాంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తెర్లాం. ఆగస్టు 15( మేజర్ న్యూస్):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం తెర్లాం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . తాసిల్దా ర్ కార్యాలయం దగ్గర తాసిల్దార్ జి హేమంత్ కుమార్ పతాకావిష్కరణ జరిపి వందల స్వీకారం చేశారు అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం దగ్గర ఎంపీపీ ఎం ఉమాలక్ష్మి పతాక ఆవిష్కరణ జరిపి పతాకావిష్కరణ చేశారు అదేవిధంగా స్థానిక పోలీస్ కార్యాలయం దగ్గర ఎస్సై సాగర్ బాబు పతాకావిష్కరణ జరిపి స్వాతంత్ర సమరయోధులపై పలు ప్రసంగాలు చేశారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం ఆరు బయట నిర్మించిన స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన అంతమొందించి ఈనాడు భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుల బాటను పైనిద్దామన్నారు. అలాగే ఎందరో మహానుభావులు ప్రాణత్యా గాలు చేసిన మహనీయులను ఎప్పటికప్పుడు స్మరించుకోవాలని వారి స్మృతినీ మనకు ఆదర్శప్రాయం అని ఆయన అన్నారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు స్వాతంత్ర ఉద్యమం పోరాట యోధుల పైన పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో జాతీయ పతాకావిష్కరణ జరిపి వందన స్వీకారం తీసుకున్నారు గ్రంథాలయం దగ్గర గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విశ్రాంతి ఎంఈఓ ఎం కృష్ణమూర్తి పతాకావిష్కరణ జరిపి వందన స్వీకారం చేశారు ఈ సందర్భంగా పలు పాఠశాలలను వసతి గృహాల్లోనూ విద్యాసంస్థల దగ్గర పతాకావిష్కరణ జరిపి ఆయా ప్రతినిధులు గౌరవ వందనం తీసుకున్నారు ఈ సందర్భంగా నిర్వహించిన కొన్ని రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు

## ఘనంగా మురిసిన జాతీయ జెండా రెపరెపలు



**పూసపాటిరేగ, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మండలంలోని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మహంతి కళ్యాణి, రెవిన్యూ సిబ్బందితో కలిసి తాసిల్దార్ ఎన్వి రమణ జాతీయ పతాకాన్ని ఎగరవేసి పోలీసుల సమక్షంలో గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు స్వాతంత్ర్య సంగ్రామంలో సాధించిన పోరాటాలతో కూడిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపతాహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో రాధిక, ఎస్సై దుర్గాప్రసాద్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కళ్యాణి ఎంపీడీవో రాధిక, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధులు దేశానికి అందించిన త్యాగ ఫలాలను ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది, సర్పంచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో ఎస్సై దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. రిల్లివలసలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి చైర్మన్ రామకృష్ణ తో కలిసి జాతీయ పతాకాన్ని ప్రధానోపాధ్యాయుడు బలివాడ శంకర్రావు ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పూసపాటిరేగ సచివాలయంలో సర్పంచ్ సీతారాం సచివాలయ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ హనుమంతరావు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు ప్రతిఫలమే ప్రతి ఆట స్వాతంత్ర్య పండుగను జరుపుకుంటున్నామని, భారతావని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందడం భారతీయులకు గర్వకారణం అన్నారు. పూసపాటి రేగ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా కమిటీ కార్యదర్శి సతీష్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. తిప్పలవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సేలం గ్రామ పెద్దలతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ పెద్దలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

(మొదటి పేజీ తరువాయి)

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

వివరించారు. ఈ పథకం వలన పేద, మధ్య తరగతి మహిళలకు నెలకు 2000 నుంచి 3000 రూపాయల ఆర్థిక భారం తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన హామీల కన్నా ఎక్కువగానే కూటమి ప్రభుత్వం మహిళలకు మేలు చేస్తోందని చెప్పారు. మహిళలు మరింత ఆర్థికంగా బలోపేతం అవ్వాలన్న ఆశాభావంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. విశాఖ ఎంపీ భరత్ మాట్లాడుతూ మహిళల్లో చాలామంది చదువుకున్నా, బయటకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోలేక ఇళ్ళకే పరిమితం అవుతున్నారని, ఉచిత బస్సు సర్వీసులు అందుబాటులోకి వచ్చిన ఈ నేపథ్యంలో మహిళలు బయటకు వచ్చి ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. దీని వలన మహిళలు బాహ్య ప్రపంచాన్ని చూడగలుగుతారని చెప్పారు. విశాఖ జిల్లాలో 576 బస్సులను మహిళల కోసం కేటాయించారని ఎంపీ తెలియజేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల చేత శభాష్ అనిపించుకొంటున్నది అన్నారు. ఫ్రీ బస్సు సర్వీసుల వలన మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఇది ఒక వినూత్న పథకం అని కొనియాడారు. మహిళలకు అనేక సౌకర్యాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్రీ బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి కూటమి ప్రభుత్వం మహిళలకు నిజమైన స్వాతంత్రాన్ని అందించిందని అన్నారు. చిరుద్యోగ మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం నిశ్శబ్ద విప్లవం అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, గండి బాబ్జి, సుధాకర్, కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగాలు వృధాకానివ్వద్దు

వారికి మంత్రి నివాళులు అర్పించారు. అలనాటి స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత 13 నెలల కాలంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను వరుసగా నేరవేర్చడమే కాకుండా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోంది. సూపర్ సిక్స్ పథకాలు కాదు సూపర్ 12 పథకాలను అమలు చేసి ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం నెంబర్ వన్ అని నిరూపించుకున్నాం. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా పరిశ్రమలన్ని రాష్ట్రాన్ని విడిచి పారిపోతే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన బ్రాండ్ ఇమేజ్ తో మరలా రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టేలా చేశారు. ఈ ఏడాది కాలంలోనే 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా...వాటి ద్వారా 10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి అనగాని తెలియజేశారు. ఇచ్చిన హామీ మేరకు ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకాన్ని ఈ రోజు నుండి ప్రారంభిస్తున్నాం. విశాఖ ప్రజల విమానయాన అవసరాలు తీర్చేందుకు నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శర వేగంగా నిర్మితమౌతోంది. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2026 జూన్ నాటికి విశాఖ ప్రజలకు ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని మంత్రి అనగాని వివరించారు.

## గాజుల అలంకరణలో 'మహాలక్ష్మి అమ్మవారు'



**నెల్లిమర్ల, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** పవిత్ర శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని గాజులతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీరామస్వామి వారి దేవస్థానంలోని ఉపాలయంలో కొలువై ఉన్న అమ్మవారికి అర్చకులు పాలు, పెరుగు, తేనె, నెయ్యి, ఫలరసాలు తదితర పంచామృతాలతోనూ, గంధంతోనూ ఘనంగా అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఐదువేల గాజులతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయంలోని శ్రీరామస్వామి వారికి ప్రాతఃకాల అర్చన, బాలభోగం తదితర కార్యక్రమాలను అర్చకులు జరిపించారు. ఆలయంలో సీతారాముల నిత్య కల్యాణం, యాగశాలలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్చకులు సాయిరామాచార్యులు, మల్లికార్జున శర్మ, నరసింహాచార్యులు, కిరణ్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## జీవీవీంసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



యొక్క నేపథ్యం..., "స్వేచ్ఛను గౌరవించడం ,భవిష్యత్తుకు స్ఫూర్తినివ్వడం "అనే పిలుపును మన భారతదేశం సూచించిందని అందుకు మనమందరం కృషి చేయాలని మేయర్ పిలుపునిచ్చారు. అనంతరం తన సందేశంలో విశాఖ నగర అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులు, ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ ను ఆర్థిక రాజధానిగా అభివృద్ధికి, రైల్వే జోన్ సాధనకు కూటమి ప్రభుత్వం సహకరించడం అభినందనీయమని ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖను ఆరోగ్య నగరంగా పరిశుభ్ర హరిత నగరంగా అభివృద్ధికి చొరవ చూపిస్తున్నారన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవాన్ని దేశమంతా అందరూ సంతోషంగా జరుపుకుంటున్నారని, విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందాలని ,ప్రజలు ఆరోగ్యవంతంగా జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నానని తెలియజేస్తూ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రగతి నివేదికను మేయర్ తన సందేశంలో తెలియజేశారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జివిఎంసిలో అందరూ కలిసి సమిష్టి కృషిగా పని చేయడం వలన విశాఖ నగరం అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఉద్యోగి నుండి అధికారి వరకు వారిలో ఒక ప్రత్యేకమైన శైలి ఉంటుందని , తను ఊహించిన దానికంటే అంతకుమించి జీవీఎంసీలో అందరూ విధులు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ప్రతి ఉద్యోగి వారి జీవితంలో ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని , కుటుంబ ఆర్థిక వ్యవస్థ పై కూడా ప్రత్యేక దృష్టి సారించి విధులు నిర్వహించుకోవాలని అధికారులకు, ఉద్యోగులు కమిషనర్ సూచించారు. విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ,స్వచ్ఛంద సంస్థలకు, నివాసిత సంక్షేమ సంఘాలకు కమిషనర్ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిద్దె తోటలు పెంచాలి ,పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో, మొక్కలను నాటండి, చెట్లను పెంచండి అనే నినాదం తో జీవీఎంసీ కె.కాలనీ పాఠశాల విద్యార్థుల నిత్య రూపకం . అలాగే భారతమాతకు జేజేలు అంటూ దేశభక్తి గీతాలను నృత్య రూపకం లో ప్రదర్శించిన కప్పరాడ , శ్యాం ప్రసాద్ నగర్ బాల్యం కేంద్రాల బాలల ప్రదర్శన ను అందరూ తిలకించి వారిని అభినందించారు. అనంతరం జీవీఎంసీలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన పలువురు అధికారులకు ఉద్యోగులకు, అలాగే విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, బ్యాంకులకు ప్రశంస పత్రాలను మేయర్, కమిషనర్ అందించి వారిని అభినందించారు. ఈ భారత స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జివిఎంసి అధికారులు ,ఉద్యోగులు, పలు స్వచ్ఛంద సంస్థలకు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ,విలేకరులకు మేయర్, కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఎంపీడీఓగా భాస్కర రావు.!



**మెరక ముడిదాం ఆగస్టు 15 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న గొర్లె. భాస్కరరావు కు స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డును ప్రదానం చేశారు. నీతి నిజాయితీకి మారు పేరు ఈయన. తన విధులు నిర్వర్తించడంలో నిరంతరం కృషీ వలుడు. ఆయన విధులు పట్ల అంకిత భావంతో పనిచేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి. శ్రీనివాస్ చేతులు మీదుగా అవార్డు ప్రధానం అందుకున్నారు. ఈయన ఉత్తమ ఎంపీడీఓ గా ఎంపిక అవ్వడం పట్ల సహచర ఉద్యోగులు , కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




## ఉత్తమ సేవ పురస్కార అవార్డుకు ఎంపికైన పరవాడ బాలికల హాస్టల్ వార్డెన్

### హోంమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న వార్డెన్ పి సుజాత



**పరవాడ, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం రోజున అందించే ఉత్తమ సేవా పురస్కారానికి పరవాడ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిని పి. సుజాత ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె హోంమంత్రి అనిత చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వసతి గృహ అభివృద్ధికి, విద్యార్థుల మెరుగైన ఫలితాలు సాధించడంలో, వసతి గృహంలోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించే విషయంలో వార్డెన్ కనబరచిన కృషికి ఉత్తమ సేవ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ వసతి గృహ అభివృద్ధికి ఉన్నతాధికారులు, వసతి గృహ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సేవా సంస్థలు,సహకరించడం వలనే తనకు ఉత్తమ సేవ పురస్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. వసతి గృహ అభివృద్ధికి సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ విజయకృష్ణన్ దత్తత గ్రామంలోనే కొండల దోపిడీ

## అక్రమ గ్రావెల్ మాఫియాకు అధికారుల మౌనం!



**అచ్చుతాపురం, ఆగస్టు 15: మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఎం జగన్నాధపురం గ్రామాన్ని ఇదివరకే జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ గర్వంగా దత్తత తీసుకున్నారు. గ్రామ అభివృద్ధికి మోడల్‌గా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నాం ఆ కలలకు విరుద్ధంగా, ఇక్కడ ప్రకృతి సంపదను బహిరంగంగా దోచేస్తున్న దృశ్యం గ్రామస్థుల గుండెల్లో మంట రేపుతోంది. గ్రామ పరిసరాల్లో కొండలను పిండి చేసి, ట్రాక్టర్లు, లారీలు నిత్యం గ్రావెల్ తరలిస్తూనే ఉన్నాయి. "ఇది మాకే కనిపిస్తుందా? రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు ఏమి చేస్తున్నారు? దత్తత గ్రామం అంటే ఇలా కబ్జా చేసుకోవడమా?" అంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగలు – రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్న ఈ దందా వలన, ఒకప్పుడు పచ్చదనంతో కప్పుకున్న కొండలు ఇప్పుడు మట్టిపరుపులుగా మారిపోతున్నాయి. "ఇలా కొనసాగితే రేపటికి మా ఊర్లో కొండల జ్ఞాపకాలే మిగులుతాయి. భవిష్యత్తు తరాలు మమ్మల్ని క్షమించవు" అని పెద్దలు వేదన వ్యక్తం చేస్తున్నారు. "మా భవిష్యత్తును కాపాడండి, ప్రకృతిని రక్షించండి" అని వారు డిమాండ్ చేస్తున్నారు మండలంలో ఎక్కడ చూసినా గ్రావెల్ తరలింపులే జరుగుతున్నాయి ప్రకృతిని నాశనం చేస్తున్నారు ఇప్పటికే పొల్యూషన్ పెరిగి మనుషులకు అనేక రకాలుగా జబ్బులు వస్తున్నాయి ధూళి దుమ్ముతో గ్రామాలు నిండిపోతున్నాయి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడు వలసిన ప్రజాప్రతినిధులు అధికారులు ఏకమై అక్రమంగా గ్రావులను తరలించడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇలా జరిగితే ముందు ముందు రోడ్లు పైకి వచ్చే ధర్నా చేయవలసి వస్తుందని తెలియపరుస్తున్నారు.

## స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణమును ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్, ఉచిత బస్సు వంటి పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రజల ఆధార అభిమానాలతో వెలు ుందన్నారు, నిన్న జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికల నిదర్శనమని అన్నారు, ప్రతిపక్షాలు కు అడ్రస్ లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారుఎలమంచిలి నుండి మునగపాక వరకు ప్రయాణించిన ఉచిత బస్సు కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, స్వాతి, ఆడారి జానకి, కడియం అనురాధ, రేబాక మాలతి, చిన్ని దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పిఆర్‌ఓగా షణ్ముఖరావు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్ షణ్ముఖ రావు కు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినదుకు గాను రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా షణ్ముఖరావును పలువురు అధికారులు అభినందించారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ రోడ్డుకు మోక్షం



**కశింకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోట ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు ప్రయాణికులు చిరకాల కోరిక నెరవేరుతుంది.ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న ప్రయాణికులు కష్టాలు తిరబోతున్నాయి. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 20 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి కూటమి నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు,మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, దాడి నాగరాజు, వేగి రామ కోటి, కృష్ణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు వేయడానికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో ఈ రోడ్డుకు మోక్షం కలవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఓటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే,ఎంపీ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం

### ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, ఆగస్టు 15 ,మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ ఎలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్ బస్ డిపోలో స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ను ప్రారంభించిన..ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రహదారుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు లు లాలం భవాని భాస్కర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం రోజున స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు ను పదకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. మహిళలకు జీరో ఫేర్ టికెట్ అందించి వారితో కలిసి ప్రయాణించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్త్రీశక్తి' పథకం ఆర్టీసీ బస్సులలో ప్రయాణం పై మహిళలు జేజేలు పలికారు ఈ పథకం కింద 5రకాల బస్సుల్లో(పల్లెవెలుగు అల్ట్రా పల్లెవెలుగు,సిటీ ఆర్డినరీ,ఎక్స్ప్రెస్,మెట్రో ఎక్స్ప్రెస్) మహిళలు, బాలికలు,ట్రాన్స్ జెండర్లు ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం . ఆయన అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర సీఎం నారాచంద్రబాబు నాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు....

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని హామీ**





**విజయనగరం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ప్రజలకు తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. పోలీసుల కవాతును, డాగ్‌షో ను తిలకించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శనలను, అగ్నిమాపక శాఖ విన్యాసాలను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, ఉపకరణాలను పంపిణీ చేశారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి శ్రీనివాస్ తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ఒనగూరే ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ రోజునుంచే స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికీ ఒక ఎంటర్‌ప్రెన్యువర్ రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సాయుధ దళాల సత్తాను నిరూపించామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని, మన జిల్లా ప్రముఖుల ఖ్యాతిని ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. ముందుగా ప్రదర్శించిన పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విజయనగరం కెజిబివి, జామి కెజిబివి, ఫోర్ట్ సిటీ స్కూల్, చీపురుపల్లి బాలసదన్, వియ్యంపేట డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొత్తవలస జెడ్‌పి పాఠశాల విద్యార్ధులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. జామి కెజిబివికి మొదటి బహుమతి, బాల భవన్‌కు ద్వితీయ బహుమతి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులానికి తృతీయ బహుమతులు లభించాయి. ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయ శాఖ, సెర్ప్-గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ-సమగ్ర శిక్ష, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైద్యారోగ్యశాఖ, గృహనిర్మాణశాఖ, విజయనగరం మున్సిపాలిటీ, పరిశ్రమలశాఖ, ముఖ్య ప్రణాళికా శాఖ, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా మొదలగు ప్రభుత్వ శాఖలు తమ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించి ఆకట్టుకున్నాయి. వీటిలో ఉత్తమ శకటాలుగా గ్రామీణ నీటి సరఫరా శాఖ, విజయనగరం మున్సిపాలిటీ, జిల్లా పరిశ్రమల శాఖ శకటాలు ఎంపికై, వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని, పురోగతిని వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. డిఆర్డిఏ-వెలుగు, పశు సంవర్ధకశాఖ, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతుల శాఖ, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయం, కాలుష్య నియంత్రణ శాఖ, ఎపిఈపిడిసిఎల్, జిసిసి, వైద్యారోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, మెప్మా, పంచాయితీశాఖ, సర్వే శాఖ, ఐసిడిఎస్, మత్స్యశాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ స్టాల్స్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జెసి సేతు మాధవన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి తదితర ప్రముఖులు సందర్శించారు. లబ్దిదారులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.




## కోర్టు ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బొబ్బిలి, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.హెచ్.వి లక్ష్మీ కుమారి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మువ్వన్నెల జెండా ను ఎగురు వేసారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి హేమా శ్రవంతి జానకీరాం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. ఆనంద్ కుమార్, తదితర న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ముగ్గురు అధికారులకు ప్రశంసా పత్రాలు



**నెల్లిమర్ల, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలంలో ఉత్తమ సేవలందించునందుకు ప్రశంస లభించింది. జిల్లా కేంద్రంలోని పోలీసు బ్యారెక్స్ లో శుక్రవారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనువాసరావు చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, సిఎస్ డిటి శంకరరావు, కొండగుంపాం సచివాలయ సర్వేయర్ తుమ్మ అశోక్ ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అధికారికా ఎంపికైన ఎంఇఓ సూర్యనారాయణ మూర్తిని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, మండల అధ్యక్షులు మద్దిల సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు. అలాగే సిఎస్ డిటి శంకరరావు, కొండగుంపాం సచివాలయ సర్వేయర్ తుమ్మ అశోక్ ని తహశీల్దార్ శ్రీకాంత్ అభినందించారు.

## మహనీయుల ఆశయ సాధనకు అందరం కృషి చేయాలి



**బాడంగి, ఆగస్టు 15: మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితంగా మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను కాపాడుతూ, మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బుడా ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ముగడ గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులతో మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. తదుపరి ప్రసంగిస్తూ, "వివిధ జాతులు, మతాలు, కులాలు కలసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనది. ప్రతి ఇంటిపైనా మువ్వెన్నెల జెండా రెపరెపలాడాలి. దేశ సమగ్రత, జాతీయ సమైక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత" అని ఆయన అన్నారు. అలాగే దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య భారతం అభివృద్ధి విద్యతోనే సాధ్యం: శంబంగి



**బొబ్బిలి, ఆగస్టు 1, మేజర్ న్యూస్:** విద్యార్థులంతా క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదవడంతో స్వతంత్రభారతదేశ అభివృద్ధి సాధ్యమవుతుందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పక్కి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో త్యాగమూర్తులు ప్రతిఫలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని ఈ రోజున అలాంటి మహానుభావులను ప్రతి ఒక్క భారత పౌరులు బాధ్యతగా స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. అదేవిధంగా పాఠశాలలో చదివిన 2024-2025 సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రధమ,ద్వితీయ శ్రేణి విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నగదు ప్రోత్సాహాలు అందజేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బొబ్బిలి, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం అర్పించి సాధించిన స్వాతంత్రాన్ని స్మరించుకుంటూ జరుపుకునే స్వతంత్ర దినోత్సవ వేడుకలను బొబ్బిలి కోట లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మువ్వన్నెల జెండా ను ఎగురు వేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పార్టీ శ్రేణుల మధ్య మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.. జాతీయ గీతాన్ని ఆలపించి, చిన్నారులు తమ దేశ భక్తిని చాటుకొన్నారు.. ఎమ్మెల్యే బేబీనాయన విద్యార్థులకు మిఠాయిని పంచిపెట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తెంటు జయప్రకాష్ 77వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణకు చారిత్రాత్మక గుర్తింపు



**భోగాపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మనం చేసే వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉన్నట్లయితే అది చారిత్రాత్మక గుర్తింపుగా చెప్పుకోవచ్చని ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి అన్నారు. భోగాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని శాఖల ఉత్తమ ఉద్యోగులకు ఘనసత్కారంతో ప్రశంసించారు. ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పచ్చిపాల నాగలక్ష్మి, దంతులూరి సూర్యనారాయణ రాజు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, సుందర హరీష్, ఎంఈఓ రమణమూర్తి, ఏవో కామేశ్వరరావు, ఏపీవో భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...



**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలలో మరో పథకం శుక్రవారం నుండి అమల్లోకి వచ్చింది. స్త్రీ శక్తి పథకాన్ని నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ నందు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, ఆధార్, రేషన్, ఓటర్ ఐడి కార్డులను కండక్టర్ చూపించి జీరో బేస్ టికెట్ పొంది రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని ఆయన అన్నారు. మహిళా అభివృద్ధి, సాధికారిత చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ప్రారంభమైందన్నారు. ఉద్యోగ విద్యా రాజకీయ రంగాలలో మహిళలకు అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, డ్వాక్రా సంఘాలు, ఉచిత గ్యాస్ కనెక్షన్ల మహిళలకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా అందించిన పథకాలుగా పేర్కొన్నారు. చంద్రబాబుతోనే మహిళా అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

## జలుమూరు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...



**జలుమూరు, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలోని ఘనముగా స్వాతంత్ర దినోత్సవ వేడుకులను శుక్రవారం జరిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జడ్పిటిసి మెండ విజయశాంతి రాంబాబు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జడ్పిటిసి విజయశాంతి రాంబాబు మాట్లాడుతూ యావన్మందికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను ఫణముగా పెట్టి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టారన్నారు. ఆ త్యాగధనుల కలలను సాకారం చేయవలసిన బాధ్యత అందరి పైన ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మార్వో జే రామారావు అధ్యక్షతన జరిగింది. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వాన గోపి జాతీయ జెండాను ఎగరవేసినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. జలుమూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అశోక్ బాబు జెండాను ఎగరవేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాను ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఉద్యోగుల పనితనంలో బాగా రాణించిన వారికి ఏఎంసీ చైర్మన్ తర్ర బలరాం, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, సర్పంచ్ బగ్గు గోవిందరావు వీరి చేతుల మీద సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, సిబ్బంది, నాయకులు, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల త్యాగఫలమే.. మన స్వేచ్ఛ స్వతంత్రం..

### : యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య





**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** ఎందరో స్వతంత్ర సమరయోధుల, త్యాగదనుల ప్రాణత్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛ స్వతంత్రమని దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఆగస్టు 15 స్వతంత్ర దినం సందర్భంగా నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎందరో వీరుల త్యాగాలను ఆయన కొనియాడారు. మనదేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు . ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణంలో ఉన్న జాతిపిత గాంధీజీ విగ్రహానికి మరియు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరంగి మురళీధర్, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కోరాడ చంద్రభూషణ గుప్త, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ధర్మాన జగన్ ,మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి పాగోటి గోవింద , మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు యాబాజి రమేష్, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్లు బూరెల్ల శంకర్,కనపల శేఖర్ రావు ఎంపీటీసీలు నేతింటి రాజేశ్వరరావు,నాగవంశం డేవిడ్ వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథన్ శర్మ, రఘు పాత్రుని శ్రీధర్, అందవరం పాపారావు, తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత్రునివలసలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్

- 60 సెంట్లు భూమిలో 6 కోట్లుతో నిర్మాణం
- భవన నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం
- శాసనసభ్యులు గొండు శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు భవన నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంఖు స్థాపన ఎపిఐఐసి అధికారులను ఆదేశించారు. పాత్రునివలసలోని టిట్కో కాలనీ వద్ద ఎపిఐఐసి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు ఆయన శుక్రవారం శంఖు స్థాపన చేశారు. ఎపిఐఐసి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సును 60 సెంట్లు భూమిలో 6 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తారు. పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సును నిర్మిస్తారు. భవనం 14,500sft. విస్తీర్ణంలో ఉంటుందని, ఇందులో 9 హాల్స్ ఉంటాయని ఎపిఐఐసి జడ్ ఎం ఎం. మురళీ మోహన్ మంత్రికి వివరించారు, ఒక్కో హాలు విస్తీర్ణం 900sft. ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఎపిఎంఐపి జనరల్ మేనేజర్ ఎం. మురళీ మోహన్, పరిశ్రమల శాఖ ఎడి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే సతీమణి కూన ప్రమీల



**ఆమదాలవలస, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో స్త్రీ శక్తి మహిళా ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శ్రేయస్కారమని అన్నారు. మహిళలకు ఉచితంగా ఐదు రకాల బస్సుల్లో ప్రయాణం కల్పించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అధికారం చేపట్టిన మరుక్షణమే మూడువేల రూపాయల పెన్షన్ 4000 రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే సాధ్యమని వివరించారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ సంక్షేమ పథకాలను ఒక్కొక్కటి ఏడాది పాలనలో అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడమే కోటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఈరోజు నుంచి అమల్లోకి వస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం దశల వారీగా హామీలన్నీ అమలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని వివరించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక వైకాపా నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షురాలు శిమ్మా మాధవి, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మొదలవలస రమేష్, సంపదరావు మురళీధర్, నూక రాజు, సనపల డిల్లేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, కూన ఆంజనేయులు,తోట రాము, ఆర్టిసి డి ఎం డి ఆర్ ఎస్ మూర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా

## స్పందన లేని పెందుర్తి తాసిల్దార్

**పెందుర్తి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్8,95వవార్డు పరిధి సచివాలయం సంఖ్య 502 పాపయ్యరాజ పాలెంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాగా నిర్మాణానికి ప్లానింగ్ అధికారుల అనుమతులు ఇచ్చారని స్థానికులు ఆశాఖలపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు 101 ప్రభుత్వ సర్వే నంబర్లు బేషరతుగా పక్కా నిర్మాణం చేసేందుకు తప్పుడు పత్రాలు చూపించి ప్రణాళికతో ఆయా శాఖలను ప్రభావితం చేస్తూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి సవాలు విసురుతున్నారు అధికారుల సహకారంతో ఈ తతంగం నడుస్తుందని స్థానికులు ప్రజాసంఘాలు అధికారులపై మండిపడుతున్నారు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం పరిధిలో ఇప్పటికే అనేకమైన విలువైన ప్రభుత్వ భూములు కబ్జారాయిలకబంధహస్తాలలో ఉన్నాయి ఎంతమంది తాసిల్దార్లు మారుతున్నప్పటికీని కబ్జాలను అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం పైన ఏసీబీ అధికారులు దృష్టి పెట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు



ఆర్డీవో,కలెక్టర్ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్,జిల్లా కలెక్టర్ 101 ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన వారిపై చట్టపరంగా ల్యాండ్రాఫింగ్ కేసులు పెట్టాలని సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పాపయ్యరాజుపాలెంలో కబ్జాకి గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకోని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజలు ప్రజాసంఘాలు కలెక్టర్నీ డిమాండ్ చేస్తున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహిళా సర్పంచ్‌కు అవమానం

- టి.డి.పి మహిళా సర్పంచ్ ని అవమానించిన కార్యదర్శి
- అర్హత లేని వ్యక్తి తో జెండా ఎగురవేశారంటూ ఆవేదన
- కార్యదర్శి వసంతపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న సర్పంచ్ కృష్ణ కుమారి



**విశాఖపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ,ఎస్.రాయవరం మండలంలోని జె వి.పాలెం గ్రామానికి చెందిన టిడిపి మహిళా సర్పంచ్ కృష్ణ కుమారి కి స్వాతంత్ర్య దినోత్సవం రోజున అవమానం జరిగింది. జెవి పాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ ను పంచాయతీ కార్యదర్శి వసంత గ్రామ ఎంపిటిసి భర్త తో పతా కావిష్కరణ చేయించడం పై సర్పంచ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరురాలిని అయినా నాతో కాకుండా స్థానిక ఎం.పి.టి.సి భర్త తో జాతీయ జెండా ను ఎగురవేయడం ఏంటని ప్రశ్నించారు. పంచాయతీ తో ఎటువంటి సబంధం లేని వ్యక్తి తో జెండా ఎగుర వేయడం బాధాకరం అని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళు గడుస్తున్నా సరే ఇంకా ఎస్.రాయవరం మండలంలోని జె.వి పాలెం మహిళా సర్పంచ్ కృష్ణ కుమారి అయిన నాపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం లో మహిళా ప్రజా ప్రతి నిధుల కి విలువ లేదని చెప్పుకొచ్చారు. టి.డి.పి పార్టీ మహిళా సర్పంచ్ పరిస్థితి ఇలా ఉంటే సాధారణ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో మీ విజ్ఞత కే వదిలేస్తున్నాను అంటూ భావోద్వేగానికి గురయ్యారు. మహిళా సర్పంచ్ అయినందుకు గాను ఇంచార్జి కార్యదర్శి వసంత తన ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూ ఇటువంటి చర్యలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి కార్యదర్శి వసంత పైనా ఆ కార్యదర్శి కి మద్దతు పలుకుతున్న ఈ. ఓ.ఆర్.డి ఇంచార్జి ఎం.పి.డి.ఓ సత్యనారాయణ పైనా అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు ,జిల్లా పరిషత్ సి.ఈ.ఓ కు పిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. కార్యదర్శి వసంత ,ఎం.పి.డి.ఓ సత్యనారాయణ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు. నాకు న్యాయం జరగకపోతే కోర్టు ను కూడా ఆశ్రయించడం జరుగుతుందన్నారు.

## భారీ ట్రాక్టర్ ర్యాలీతో రైతు సంబరాలు




**భీమిలి, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** రైతు సంబరాల్లో భాగంగా బుధవారం తగరపువలస జంక్షన్ నుంచి భీమిలి మార్కెట్ యార్డ్ వరకూ భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన రైతన్నలు నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ప్రకటించడంతో రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.

## అంకిత భావానికి సేవా పతకం



**విశాఖపట్నం, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** 2022లో సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొంది ప్రస్తుతం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సహాయ పౌర సంబంధాల అధికారిగా విధులను నిర్వహిస్తూ, 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నుండి ఉత్తమ ఉద్యోగిగా అవార్డును వి. శ్రీనివాసరావు అందుకోవడం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## విశాఖ వ్యాలీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**ఆరిలోవ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** నగరంలోని పాత డెయిరీ ఫారం ప్రాంతంలో గల విశాఖ వ్యాలీ పాఠశాలలో బుధవారం అత్యంత వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఐకాన్ క్యాంపస్ లో ప్రిన్సిపల్ డాక్టర్. ఈశ్వరి ప్రభాకర్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ పరమాత్మ విగ్రహానికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి వెన్న తినిపించారు. అనంతరం విద్యార్థుల కరచాల ధ్వనుల మధ్య ప్రిన్సిపల్ ఈశ్వరి ప్రభాకర్ ఉట్టెను కొట్టారు. ఈ సందర్భంగా చిన్నారుల కృష్ణుడు, రాధిక, గొల్లభామల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జయ జనార్ధన.. కృష్ణా రాధికా పతే... అంటూ చిన్నారులు చేసిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. సాంప్రదాయం ఉట్టిపడేటట్టు కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ గృహానికి నేవీ వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత

**ఆరిలోవ, ఆగస్టు 13, మేజర్‌న్యూస్:** చినగదిలిలోని బాలికల సంరక్షణ (జువైనల్ హెూం ఫర్ గర్ల్స్) గృహానికి నేవీ వెల్ఫేర్ వెల్నెస్ అసోసియేషన్ చేయూత అందించింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా గదులకు సున్నాలు వేయించటంతో పాటు అక్కడ ఉండే బాలికల అసవరాల దృష్ట్యా పలు రకాల వస్తువులను వితరణ చేసింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో అక్కడ ఉండే బాలికలకు పోటీలు నిర్వహించి బహుమతులుగా ఇచ్చేందుకు గాను కొన్ని రకాల వస్తువులను సమకూర్చింది. ఈ క్రమంలో బుధవారం నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేసన్ సభ్యులు చినగదిలిలోని బాలికల సంరక్షణ గృహాన్ని సందర్శించి అక్కడి అవసరాలకు తగ్గట్లు ఆర్వో ప్లాంటు, ఫ్రిడ్జ్, బాలికలకు నాప్ కిన్స్, దుస్తులు తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సంరక్షణ గృహ సూపరింటెండెంట్ సీహెచ్ నయోమి, వైద్యురాలు డా.శోభారాణి, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రేఖ తదితరులు పాల్గొన్నారు.



### పోర్టులో ఘనంగా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**విశాఖపట్నం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. అక్కయ్యపాలెం పోర్టు గోల్డెన్ జూబ్లీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వేదికగా నలిచింది. పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు, ఐఏఎస్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ గౌరవ వందనం సమర్పించగా, చైర్‌పర్సన్ పరేడ్‌ని పరిశీలించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు మాట్లాడుతూ ముందుగా పోర్టు అధికారులు, సిబ్బంది, స్టీవిడోర్లు, స్టేక్‌హోల్డర్లు, మీడియా ప్రతినిధులందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నం నగర ప్రజలకు మౌలిక సదుపాయల కల్పనకు పోర్టు కట్టుబడి ఉందని చైర్ పర్సన్ వెల్లడించారు. సమాజానికి మేలు చేయడంలో పోర్టు ఎప్పుడూ ముందుకు ఉంటుందని అన్నారు. స్వచ్ఛ భారత్ లో విశాఖపట్నం పోర్టు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఇందుకు సహకరించిన పోర్టు ఉద్యోగులను ఆయన ప్రసంసించారు. విశాఖపట్నంలో కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక అధికార యంత్రాంగంతో కలిసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేస్తున్నట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో పోర్టు చరిత్రలోనే రికార్డు స్థాయిలో సరుకు రవాణా చేసినట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ ఏడాది కూడా పోర్టు సరుకు రావణాలో మంచి ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. సామాజిక బాధ్యతలో బాగంగా సమాజ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దేశ భక్తిని చాటేలా నిర్వహించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. సీఐఎస్ఎఫ్ సిబ్బంది ద్వారా విఐపి భద్రతకు సంబంధించి నిర్వహించిన మాక్ డ్రిల్, స్నిఫర్ డాగ్ ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఆపరేషన్ సింధూర్ తో దేశభక్తిని ప్రదర్శించేలా చేసిన నృత్య రూపకం అమితంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోర్టులో పనితీరులో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, పోర్టు భాగస్వాములు, స్టేక్ హోల్డర్ లకు చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వేడుకలను విజయవతంగా నిర్వహించిన డిప్యూటీ చైర్ పర్సన్, చీఫ్ విజిలెన్స్ అధికారి, పోర్టు కార్యదర్శి, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ మరియు విభాగాధిపతుల కృషిని చైర్ పర్సన్ ప్రసంసించారు. స్టేక్‌హోల్డర్లు, ట్రేడ్ పార్టనర్స్ ల నిరంతరం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పోర్ట్ అభివృద్ధి కోసం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత అంకితభావం, నిబద్ధతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఘనంగా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీఎంఆర్డీఏ కార్యాలయంలో మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన తదుపరి మాట్లాడుతూ మొదటగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భముగా అందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితంగా బ్రిటిష్ వారి కబంధ హస్తాలనుండి మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని వారందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, గౌ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అదేవిధంగా గత సంవత్సర కాలంగా వీఎంఆర్డీఏ లోని అన్ని విభాగాల సిబ్బంది కృషి కారణంగా సంస్థ ఆర్థిక క్రమశిక్షణతో ఎంతో ప్రగతిని సాధించిందని కొనియాడారు. వీఎంఆర్డీఏతనవంతుగా విశాఖ, విజయనగరం మరియు అనకాపల్లి జిల్లాలలో బృహత్ ప్రణాళిక రహదారులను, మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యానవనాల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తి, కృషితో వీఎంఆర్డీఏ మరిన్ని ఎత్తులను అధిరోహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, డీఎఫ్‌వో సుజాతా శివానీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మకు ప్రశంసా పత్రం



**విశాఖపట్నం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** స్థానిక విద్యా సంస్థ లో 30 సంవత్సరాలుగా ఎటువంటి మచ్చలేకుంట చేసిన సేవలను గుర్తింపుగా డీఈవో ఆఫీసులో పని చేస్తున్న బి. బంగారమ్మకు పురస్కార ప్రశంస పత్రం ఇవ్వడం జరిగింది. బంగారమ్మ జూనియర్ క్లర్క్ నుండి ఆడిటర్ వరకు నిస్వార్థంతో, నీతి నిజాయితీ తో ప్రభుత్వానికి ఉత్తమ సేవలు అందించినఐదుకు. ఆమెను కొనియాడారు. ఈ 79వ స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్, సీపీ, జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు

## ప్రతిభకు పురస్కారాలు











శుక్రవారం పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ప్రతిభ అవార్డులను మంత్రి అనగాని నుంచి స్వీకరిస్తున్న

1. జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ
2. జీవీఎంసీ చీఫ్ సీటీ ప్లానర్ ప్రభాకర్
3. జీవీఎంసీ సీఎంహెచ్‌వో డాక్టర్ నరేష్ కుమార్
4. జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ పల్లంరాజు
5. జీవీఎంసీ ఎస్ఈ కె.వి.ఎన్. రవి

# అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని ఉద్ఘాటన
- రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను వివరించిన మంత్రి
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో..
- ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన..
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందన తదితర అధికారిక ప్రక్రియల నడుమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పార్వతీపురం జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా యంత్రాంగం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు మంత్రివర్యులు పరేడ్ మైదానాన్ని సందర్శించి, పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా... పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభా వేదిక నుంచి రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రగతి నివేదికలో విపులంగా వివరించారు. ఒకసామాన్య గిరిజన కుటుంబంలో పుట్టి, వారి కష్టాలు చూసి చలించిపోయిన తనకు గిరిజన శాఖ ద్వారా ఆ కష్టాలు తీర్చగలిగే అవకాశం, అదృష్టం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మన ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం, మంచి ప్రభుత్వమని తెలియజేస్తూ తన సందేశాన్ని ముగించారు. బిందు, లైకా, శాండీ పేరు గల పోలీసు జాగిలాలు (డాగ్స్) చేసిన ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా బిందు జాగిలం మంత్రికి నోటితో పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, బిందు,శాండీ, లైకా చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ, విద్యా శాఖ, ఐటీడీఏ, మహిళా శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అటవీ, పీ 4 మరియు అగ్నిమాపక, విపత్తుల నివారణ నిర్వహణ సంస్థలు ఉన్నాయి. కాగా ఐసీడిఎస్ ప్రథమ, విద్యా శాఖ ద్వితీయ, గ్రామీణ నీటి సరఫరా తృతీయ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నాయి. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలువివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. తొలుత గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ విద్యార్థులు దేశ్ కీ రంగీల, గీతానికి చేసిన నృత్యాలు, కొత్తవలస కేపీఎం హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి సంగీతానికి చేసిన ప్రదర్శనలు అలరించాయి. సీతానగరం కేజీబీవీ విద్యార్థులు చూడ చక్కని తల్లి గీతానికి, సీతంపేట కేజీబీవీ విద్యార్థులు చేసిన థింసా నృత్యం ఆహుతులను అబ్బురపరచాయి. పార్వతీపురం టీఆర్ఎంఎం హై స్కూల్ విద్యార్థులు చేసిన ఎత్తర జెండా గీతానికి, గరుగుబిల్లి కేజీబీవీ విద్యార్థులు చేసిన పిరమిడ్ మరియు జయహెూ గీతానికి చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల అనంతరం విద్యార్థులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కాగా గరుగుబిల్లి కేజీబీవీ ప్రథమ, సీతానగరం కేజీబీవీకి ద్వితీయ స్థానం రాగా, కేపీఎం హై స్కూల్ తృతీయ, సీతంపేట కేజీబీవీ కన్సోలేషన్ బహుమతులను అందుకున్నాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి మంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 589 మంది అధికారులు, సిబ్బంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ అభివృద్ధిని తెలియజేసే విధంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటుచేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, గిరిజన సహకార సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉద్యానవన మరియు సూక్ష్మ బిందు సేద్య విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేయగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయ వివరాలను మంత్రివర్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకల్లో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్. రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఐసీడిఎస్ పథక సంచాలకులు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూనా, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ కుమార్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి పి.సింహాచలం,ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎంతోమంది త్యాగ వీరుల ఫలమే నేటి ఈ స్వాతంత్రం

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మ లక్ష్మీపురం, ఆగస్టు 15 (మేజర్ న్యూస్):** ఎంతోమంది త్యాగ వీరుల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కార్యాలయ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలంగా మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. మన దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. అలాగే గుమ్మలక్ష్మీపురంలో మార్కెట్ కి వెళ్లే దారిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు. అనంతరం వర్తక సంఘం కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఎమ్మార్వో ఎన్.శేఖర్, ఆర్ఐ బి.శివ మరియు స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్ రావు, విశ్రాంత వైద్యులు జి. ప్రభాకర్ రావు,వర్తక, వైశ్య సంఘం ప్రతినిధులు హరి ప్రసాద్, బుడంకాయల వెంకట్రావు, కూటమి నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, వర్తక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**సీతానగరం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సీతానగరం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఆమె సిబ్బందితో కలిసి పతాక ఆవిష్కరణ చేయటం జరిగినది. అనంతరం సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు "మాధక



ద్రవ్యాలు సేవించటం వలన కలిగే అనార్థాలు" పైన వ్యాస రచన పోటీలు నిర్వహించటం అయినది. దీనిలో ప్రథమ బహుమతి తాన్న అవీష, ద్వితీయ బహుమతి డి. శ్రీదేవి .తృతీయ బహుమతి . తేజస్విని గెలిపొందగా బహుమతులు ప్రదానం చేయటం అయినది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని . వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనదన్నారు. ప్రతి ఇంటిపైనా మువ్వెన్నెలా జెండా రెపరెపలాడాలన్నారు. దేశ సమగ్రత, జాతీయ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసారని, అలాంటి వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ సిబ్బంది తో పాటు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్లలో పనిచేయుటకు కావలెను.

1. అనకాపల్లి రూరల్ 2. యలమంచిలి
3. చోడవరం 4. బుచ్చయ్యపేట
5. నక్కపల్లి 6. కె.కోటపాడు

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

## యువత బాధ్యత నెరిగీ అభివృద్ధి వైపు అడుగులు వేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 15 (మేజర్ న్యూస్):** యువత బాధ్యత నెరిగి అనుకున్నది సాధించే దిశగా అడుగులు వేసి దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావడమే నిజమైన స్వాతంత్ర్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శ్రీవరం విద్యార్థుల నిద్దేశించి మాట్లాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని శుభం కలగాలని ఆకాంక్షించారు. తాను ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టి విద్యార్థులు ప్రగతి పథంలో నడవాలని వారి చదువు నిమిత్తం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టారో వివరిస్తూ ఇంకా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏమి చేయాలనుకుంటున్నారో వివరించారు. పి జి సెంటర్ ఏర్పాటు, అదనపు తరగతి గదులు, హాస్టల్లు లాంటి సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ సంవత్సరం విద్యార్థులకు సిబ్బందికి ఆయురారోగ్యాలు అభివృద్ధి కలగాలని శుభాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం నృత్యలు చేసి అలరించారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, అధ్యాపకులు కల్పన, శ్రీవాణి, తులసి, సత్య, చిన్నారావు, జమ్మయ్యలు విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో ఎమ్మార్వో, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు ఉద్యోగులు విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఆవిర్భవించనిందని ఈ దశగా ప్రధాన నరేంద్ర మోడీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వెల్లడించారు శత్రు దేశాలు భయ పడేలా మన శక్తి సామర్థ్యాలు పెరిగాయని వెల్లడించారు రాష్ట్రంలో చంద్ర బాబు సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత శక్తివంతమైనదిగ తీర్చిదిద్దుతున్నారని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీల అమలు చేసి రైతులు కార్మికులు ఉద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతూ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర సంబరాలు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 15 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి మాట్లాడుతూ... ఆనాడు భారతదేశానికి ఎంతోమంది మహానుభావులు చేసిన త్యాగ ఫలితమే నేడు భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం లభించిందని అన్నారు. ఈ మేరకు నేటి యువత ఆ మహానుభావులను అనుసరించి దేశానికి సేవలను చేసి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మండల పరిధిలోని రావివలస గ్రామానికి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ మరియు విశ్రాం త ఉపాధ్యాయులు మర్రాపు సత్యనారాయణ మాస్టారు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని శ్రీప్రజ్ఞ పబ్లిక్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం మర్రాపు సత్యనారాయణ మాస్టారుతో పాటు,డాక్టర్ వెంగళ శివున్నాయుడులు బహుమతులను పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో విశ్రాంత ఉపాధ్యా యులు సత్యనారాయణ మాస్టారు తో పాటు డాక్టర్ వెంగళ శివున్నాయు డులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠ శాలకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.అదే విధం గా ఆటల పోటీల్లో గెలుపు ఓటము లు సహజమని అయితే విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఈసందర్భంగా సత్య నారాయణ మాస్టారుతో పాటు డాక్టర్ వెంగళశివున్నాయుడులు పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం బోను సత్యనారాయణ మాస్టారుతో పాటు డాక్టర్ వెంగళ శివున్నానా యుడులను శ్రీప్రజ్ఞ స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈకార్య క్రమంలో శ్రీప్రజ్ఞ స్కూల్ ప్రధానో పాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యా యులు క్రాంతి, గోవిందరావు, అప్పలనాయుడు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పోలీస్ సంప్రదాయ వందనాల నడుమ జాతీయ జెండాను ఎగురవేసి,జండా వందనం చేశారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎస్బి, డిసిఆర్బి, ఏఆర్, అధికార్లు, సిబ్బంది సిబ్బంది పాల్గొని జెండా వందనం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూలి%ొ%. దాదాపు రెండు వందల ఏళ్ల పాటు సాగిన బ్రిటిష్ పాలనలో బానిసత్వాన్ని చవిచూసిన భారత దేశం, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితంగా 1947 సం. ఆగష్టు 15న మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, మనం ఇప్పుడు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యం వారి త్యాగ ఫలితమేనని, స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు సంసిద్ధులై ఉండాలని, అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలని, వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో.. ఆ కలలను మనమందరం సాకారం చేయాలని మరియు ప్రజా సేవకు సంసిద్ధులై విధుల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అధికారులకి సిబ్బందికి తెలియచేసారు. అనంతరం అధికారులకి, సిబ్బందికి మిఠాయిలును పంచిపెట్టి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ జెండావందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా, పాలకొండ డీఎస్పీ రాంబాబు,ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సి ఐ రంగనాథం,సిసిఎస్ సిఐ ఎం.అప్పారావు, సోషల్ మీడియా,సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు , డిసిఆర్బి సిఐ సుధాకర్, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, శ్రీనివాస రావు ఎస్ఐలు ,ఆర్ఎస్ఐలు మరియు జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడిఎలో పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఐటీడిఎ కార్యాలయంలో జిల్లా కలెక్టర ఎ.శ్యామ్ ప్రసాద్ జాతీయ జెండాను శుక్రవారం ఉదయం ఎగరవేశారు. జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటాలకు పూలమాలాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** పార్వతీపురం టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయహెూ భారత్ ఇండియా జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అని 2047 నాటికి ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందని స్పష్టం చేశారు ప్రధాన నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమాజాన్ని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నాయని వెల్లడించారు. ఎందరో మహానుభావులు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అందరం కలిసి సమిష్టిగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకుగాను డాక్టర్ జగన్మోహన్‌కు అవార్డు



**సీతానగరం/పార్వతీపురం,ఆగస్టు15 మెజర్ న్యూస్:** వైద్యారోగ్యశాఖ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా లో ఉత్తమైన సేవలు అందించినందుకు గాను జిల్లా ఎన్.సిడి&ఆర్.బిఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ మాత్యులు గుమ్మిడి. సంధ్యారాణి,జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆరోగ్యశాఖకు చెందిన వివిధ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు, ముఖ్యంగా యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయడంలోనూ,యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు అవార్డులు దక్కి మంచి గుర్తింపు తీసుకురావడంలో యోగాంధ్ర నోడల్ అధికారిగా ఆయన ముఖ్య భూమిక పోషించారు.అవార్డు అందుకున్న సందర్భంగా డిఎంహెచ్ఓ ఎస్.భాస్కర రావు,ఆరోగ్యశాఖ వైద్య అధికారులు,సిబ్బంది జగన్మోహన్ కు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సీతానగరం, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మండలంలో పలు గ్రామాల తో సహా ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి గ్రామాలలో కార్యాలయాలు పాఠశాలలు మువ్వన్నెల జెండా రెపరెపలాడింది మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బలగ రమణమ్మ అలాగే మండల తాహ ల్దార్ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయం జెండా ఆవిష్కరించారు. ఈ మేరకు ఎంపీపీ బలగ రమణమ్మ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా ఈ దేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని అటువంటి మహనీయుని సేవలను ఎప్పటికీ మరవకూడదు అన్నారు సీతానగరం పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎం రాజేష్ పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ సుజాత. సీతానగరం . పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారిలు పి ఉషారాణి. పి రమ్య ఆధ్వర్యంల లో . పెద బోగీల మేజర్ పంచాయతీలో సర్పంచ్ జొన్నాడ తెరేజమ్మ . బూర్జ ఆయుష్ వైద్యశాలలో వైద్యులు హేమక్షి జెండా ఎగరవేయగా. శశిభూషణ్. తిరుపతిరావు మురళి . కామేశ్వరరావు. శ్రీలక్ష్మి. ధనలక్ష్మి తదితరులు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల్లో జెండా ఎగరవేసి. పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో గెలుపొందిన వాళ్లకి బహుమతులు అందించారు.. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ జిల్లా సాధన సమితి సమావేశాన్ని జయప్రదం చేయండి

**పాలకొండ జిల్లా సాధన సమితి విజ్ఞప్తి**




**పాలకొండ, ఆగస్టు 15,మేజర్ న్యూస్:** ఈనెల 17 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ అయ్యప్ప శంకర్ ఫంక్షన్ హాల్ పాలకొండ లో రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న పాలకొండ జిల్లా సాధన సమితి విస్తృత స్థాయి సమావేశమునకు అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాధన సమితి పిలుపు నిచ్చింది.అందరి అభిప్రాయాలు,సూచనలు సలహాల తో ఈనెల 29 లేదా 30 తేదీలలో రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఉమ్మడి జిల్లా శ్రీకాకుళం రానున్న సందర్భంగా పాలకొండ ప్రాంత అన్ని వర్గాల అభిప్రాయాలు,సూచనలను సలహాలను స్వీకరించుట కొరకు సదరు సమావేశం జరుగుతున్నది. తదుపరి నివేదికను రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘమునకు సమర్పించబడును. కావున అతి విలువైన సూచనలు సలహాలతో ఈ సమావేశం హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేసుకుంటున్నాం. ఆగస్టు 13న న ద్విసభ్య సభ్యులు బృందం ఒకటి,జిల్లా విభజన పై ఏర్పడ్డా మంత్రివర్గ ఉప సంఘమునకు రాష్ట్ర సచివాలయంలో పాలకొండ జిల్లా సాధన సమితి తరపున విజ్ఞప్తిన పత్రం అందచేసిన విషయము అందరికీ విదితమే.తదుపరి చర్యలు నిమిత్తము సాధన సమితి విస్తృతస్థాయి సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశానికి తామెల్లరు విచ్చేసి తగు సూచనలు,సలహాలు ఇవ్వవలసిందిగా సాధన సమితి హృదయపూర్వకంగా కోరుచున్నాది. విలేకరుల సమావేశంలో జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు కానపాక చౌదరి నాయుడు,అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు,ట్రెజరర్ సబ్బ నానాజీ,సాధన సమితి నాయకుడు రెడ్డి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనిది



**గరుగుబిల్లి, ఆగస్టు 15 , మేజర్ న్యూస్:** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా నాడు భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని వారికి త్యాగాలను మనం ఎల్లప్పు డూ గుర్తుంచుకోవాలని మండల పరిషత్తు అధ్యక్షులుఉరిటి రామా రావు అన్నారు.ఆగస్టు 15 సంద ర్భంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ఉరిటి రామారావు పతాకావిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సమావే శంలో ఎంపీపీ రామారావు మాట్లా డారు.ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యము ఎందరో మహాను భావుల త్యాగఫలమని పేర్కొన్నారు. వారి త్యాగ ఫలాలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎంద రో మహనీయులప్రాణత్యాగాల ఫలి తంగానే స్వాతంత్ర్యం వచ్చిందన్నా రు.మండల తహసిల్దార్ కార్యాల యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తహసిల్దార్ పి బాల పతాకావిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ఎందరో స్వాతం త్ర సమరయోధుల త్యాగఫలంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నా రు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం ఏవో నాలి అర్జునరావు, కార్యా లయ సిబ్బంది పాండ్రంకి శ్రీనివాస రావు, బెంకిలి శ్రీనివాసరావు, గంట రామినాయుడు, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, గంట విజయలక్ష్మి, డాకోజు సూర్య ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెంటు జయప్రకాశ్ సేవలు స్ఫూర్తిదాయకం





**బాడంగి, ఆగస్టు 15 (మేజర్ న్యూస్):** కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ సేవలు మరువ లేనివని, ఆయన ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి స్ఫూర్తిదాయకమని బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నా యిన, బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు లు అన్నారు శుక్రవారం జయ ప్రకాష్ 77వ జయంతి సందర్భంగా, బాడంగి మండల టిడిపి కార్యాలయంలో తెంటు జయప్రకాశ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా ఆయన సమాధి వద్ద జెపి భార్య సత్యవతమ్మ, కుమారుడు లక్ష్మునాయుడు, కోడలు డా. మంతిని రెష్మ పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు ఇద్దరు మాట్లాడుతూ “తెంటు జయప్రకాశ్ గారి ఊపిరి నియోజకవర్గ అభివృద్ధే, ప్రజలే ఆయన ప్రాణం. తెర్లాం, బాడంగి, మెరకముడిదాం మండలాల అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారు. ప్రజా సేవే ధ్యేయంగా నిలిచి, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఉత్తమ రాజకీయ నాయకుడు ఆయన” అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ జనరల్ సెక్రటరీ గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, మండల టిడిపి సెక్రటరీ ఎల్. సత్యం, బి. జగన్నాథం నాయుడు, పాల్తేరు పిఏసీఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ నాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, ఎల్. ఈశ్వరరావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## త్యాగధనుల కృషి మరువలేనిది: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఆగస్టు 15, మేజర్ న్యూస్ :** దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చేందుకు ఎంతోమంది త్యాగదనులు చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన వస్తువులు, వాటి తయారీ, స్వయం ఉపాధి పొందుతున్న తీరు, ఉపాధి కల్పన శిక్షణ సద్వినియోగం చేసుకుంటున్న తీరు తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ సేవలు ఉద్యోగులకు మంత్రి సంధ్యారాణి తో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పురస్కారాలు ప్రధానం చేశారు. స్త్రీ నిధి కింద 98 .61 కోట్ల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది త్యాగదునులు కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. భారతదేశ ప్రజలు స్వేచ్ఛ వాయు కోసం కృషిచేసిన వారి ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, జెసి శోభిక, సబ్ కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

## టైపిస్టు శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**గరుగుబిల్లి ,ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో టైపిస్ట్ గా పని చేస్తున్న బెంకిలి శ్రీనివాసరావును శుక్రవారం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు తదితరులు ఘనంగా సన్మానిం చారు.మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న శ్రీనివాసరావు ఉద్యోగ బాధ్యతలు నిర్వహణలో విశేష ప్రతిభ కనబరచడంతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా టైపిస్ట్ శ్రీనివాసరావుకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి, ఎంపీడీవో కార్యాలయ ఏవో నాలి అర్జునరావు, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉం టుందని పేర్కొన్నారు.సన్మాన గ్రహీత బెంకిలి శ్రీనువాసరావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కార్యాలయ సిబ్బంది సన్మానం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నా రు.ఈకార్యక్రమంలో పెదిరెడ్డి వెంకట నాయుడు, బోను తిరుపతిరావు, నల్ల శశిభూషణరావు, అక్కేన నారా యణరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గంట రామినాయుడు, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, గంట విజయ లక్ష్మి ,అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, తదితరులు పాల్గొ న్నారు.

## షిరిడి సాయి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు

**పూసపాటి రేగ, ఆగస్టు 15, మేజర్ న్యూస్:** మండలంలోని కందివలస సమీపంలో ఉన్న మహిమాన్విత శిరిడి సాయి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం కాకడ హారతి తో ప్రారంభమైన కార్యక్రమం స్వామివారికి సాయి గురువు బొడ్డు విజయరామయ్య ఆధ్వర్యంలో క్షీరాభిషేకాలతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులతో కలిసి సాయి గురువు విజయరామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సాయి సన్నిధిలో సాయి తత్వం, షిరిడి సాయి జీవిత సత్యాలను తెలిపే మహిమాన్విత మహిమలను భక్తులకు ఉపదేశించారు. అనంతరం భక్తులకు అన్నదానంతో పాటు పేద విద్యార్థులకు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులతో పాటు సాయి సేవకులు కూడా పాల్గొన్నారు.

## గిరి గర్భిణీలకు పళ్ళు,హార్లిక్స్, మిల్క్ ప్యాకెట్స్ వితరణ



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 15 (మేజర్ న్యూస్):** దేశానికి స్వాతంత్రం సిద్ధించిన వేళ గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ గుమ్మలక్ష్మీపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక వైటీసీలో ఉంటున్న పలువురు గిరి శిఖర గర్భిణీలకు శుక్రవారం పళ్ళు, మిల్క్ ప్యాకెట్స్, ఫ్రూట్స్ లను పంపిణీ చేశారు. ఈ మేరకు స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము ఆధ్వర్యంలో జి సి ఎం ఎస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జెసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాము మాట్లాడుతూ... ప్రతి ఏడాది తమ బ్రాంచ్ కార్యాలయం ఆవరణలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను నిర్వహించుకుంటున్నామని, ఈ ఏడాది కూడా బ్రాంచ్ కార్యాలయంలో పంద్రాగస్టు సంబరాలను నిర్వహించి అనంతరం స్థానిక వైటీసీలో ఉంటున్న గిరిశిఖర గర్భిణీ స్త్రీలకు చిరు సహాయం అందించాలన్న సద్దుదేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి బ్రాంచ్ అకౌంటెంట్ టి. తమ్మయ్య, డీ.ఆర్స్ మరియు ఎంఎల్ఎస్ గోదాము సూపర్నెంట్ కే.సంఘం నాయుడు, పెట్రోల్ బంక్ ఇన్చార్జ్ పి. కృష్ణారావు, గ్యాస్ గోదాం ఇన్చార్జి దొర, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**పాలకొండ, ఆగస్టు 15,మేజర్ న్యూస్:** నగర పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి. కార్యక్రమంలో కమిషనర్ రత్నరాజు, కౌన్సిలర్లు వెలమల మన్మథరావు, గంటా సంతోష్ , బాసూరు కాంతారావు, కడగల రమణ, తుమ్మగుంట శంకరరావు, కొరికాన గంగునాయుడు, కొంచాడ అరుణకుమాఐ, పడాల రాంబాబు, తూముల లక్ష్మణ, ఆకుల కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బొబ్బిలి, ఆగష్టు 15, మేజర్ న్యూస్:** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం బొబ్బిలి నందు వైస్ ఎంపిపి అరసాడ శంకర్రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు.సదరు కార్యక్రమమునకు ఎంపీడీవో పి. రవికుమార్, ఏవో అప్పారావు, స్థానిక డి ఈ ఆర్డబ్ల్యూఎస్, డి ఈ పి ఆర్, మండల ఇంజనీరింగ్ అధికారి , మండల ఎడ్యుకేషన్ అధికారి వాసు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు,ఇతరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావులు త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలితాలు: ఎమ్మెల్యే జయకృష్ణ





**సీతంపేట, ఆగష్టు 15, మేజర్ న్యూస్:** ఎందరో మహానుభావుల త్యాగాలు ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు జరుపుకుంటున్నామని స్థానిక శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం సీతంపేట ఐటిడిఏ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.పోలీస్ల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ ప్రతీ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలన్నారు.అనంతరం ఐటీడీఏ ఈ ఏడాది ప సాధించిన ప్రగతి నివేదికను నివేదించారు బాలబాలికలకు దేశభక్తి భావాన్ని ఉపాధ్యాయులు ఉద్బోదించాలనారు. సౌంస్కృతిక కార్యక్రమాలును తిలకించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నల్ జగన్నాద్, ఏ పీఓ చిన్న బాబు, డి డి అన్నదొర, డిప్యూటీ డి ఈ ఒ జి రామ్మోహన్ రావు, పాలకొండ టీడీపీ ఇంచార్జి పి. భూదేవి, టీడీపీ రాష్ట్ర సభ్యులు ఎం. తేజావతి, టీడీపీ మండల అధ్యక్షులు తోట ముఖలింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి సంధ్యా రాణి ఐటీడీ ఏ టీడీపీ కో ఆర్డినేటర్ ఇమరిక పవన్, చెంద్రశేఖర్ తదితర ఐటీడీఏ అధికారులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జయ కృష్ణ ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు.

## పాములవలసలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ



**తెర్లాం, ఆగస్టు 15, (మేజర్ న్యూస్):** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం పాములవలస ప్రాథమిక పాఠశాల పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు స్కూల్ కమిటీవైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు దార్లపూడి రామ్మోహన్రావు నేతృత్వంలో పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అలాగే పిల్లలు బడికి వచ్చే విధంగా ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు బడికి వచ్చేలా తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేయాలని వారంతా వివరించారు అదేవిధంగా సర్పంచ్ ప్రతినిధి చ ప్ప ఈశ్వరరావు తెలుగుదేశం యువత రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అమరపి సురేష్ విశ్రాంతి పంచాయతీ అధికారి మరిచర్ల త విటి నాయుడు పంచాయతీ కార్యదర్శి తేజ కుమారి పలువురు పెద్దలు దత్తి సత్యనారాయణ కొయ్యాన మహేశ్వరరావు రావిపల్లి కుచేలరావు ఎండిఎం నిర్వాహకులు ఆశా వర్కర్లు ఆయా పిల్లలు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు పెద్దలకు తీపి మిఠాయి నందించి వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలకొండ, ఆగస్టు 15,మేజర్ న్యూస్:** ఆర్ట్స్ సంస్థ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ కృష్ణ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ నాబార్డు మేనేజర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశం యొక్క అభివృద్ధికి పని చేయాలని నాబార్డ్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ప్రాంతాల్లో పనిచేయడం జరుగుతుందని వారి జీవనోపాధిలో అభివృద్ధి కల్పనలో ఎంతో కృషి చేయడం జరుగుతుందని మన రైతు ఉత్పద్దాల కంపెనీల ద్వారా మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు డైరెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరూ అందుకోవాలని మనకు కల్పించిన హక్కులను విధులు గాంధీజీ ఆశయాలు పనిచేయాలని అలానే ఈ సందర్భంగా శ్రీకాకుళం ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన జిల్లా కేంద్రంలో మన జిల్లా గొప్పతనాన్ని చాటిచెప్పిన ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని ఈ విధంగా ఎన్నో వీరుల శాఖ ఫలంతో వచ్చినటువంటి యొక్క స్వాతంత్ర దినోత్సవాన్ని అందరూ జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు మరియు టి రాజశేఖర్ సీనియర్ శాస్త్రవేత్తలు ఉజ్జనవన పరిశోధన కేంద్రం పెద్దపేట వారు ఆర్ట్ సంస్థ కోఆర్డినేటర్ నూక అనూప్, బి శంకరరావు సీఈవో మన్యం సహజ ఉత్పత్తి దాని కంపెనీ ఎం రవి మా తోట ఉత్పత్థాల్ కంపెనీ మరియు ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రశంసా పత్రాలు పొందిన ఏజెన్సీ అధికారులు





**సీతంపేట ఆగష్టు 15 మేజర్ న్యూస్:** ఏజెన్సీలో గిరిజనులు సంక్షేమానికి, విద్యా భోదనకుసీతంపేట, శాంతి భద్రతలకు, సీతంపేట పంచాయతీ పరిశుభ్ర తకు తదితర అంశాలు పై పలువురు అధికారులు కు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జి సంధ్యా రాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా లో జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రశంసా పత్రాలు పొందారు. దోనుబాయ్ ఎస్ఐ మస్తాన్ రావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మల్లి, ముత్యాలు హెచ్ ఎం లు నారాయుడు, శ్రావణి, టీచర్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

# పరవాడ మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పరవాడ, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** దేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను పాఠశాలు, పరిశ్రమలలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ జండా ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు, ఎంపీటీసీ2 పైలా శ్రీనివాసరావు, ఎంఈఓ లు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో తాసిల్దార్ నాగరాజు జెండా ఆవిష్కరించి సిబ్బందితో కలిసి జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు అనంతరం పాఠశాల విద్యార్థులకు సీట్లు పంపిణీ చేశారు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సిఐ మల్లికార్జున రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఫార్మాసిటీ లో గల విశాఖ ఫార్మాసిటీ రామ్ కి కార్యాలయంలో నిర్వహించిన జాతీయ దినోత్సవం వేడుకలలో డీజీఎం గిరిధర్ బక్షి జాతీయ జెండా ఆవిష్కరించి అక్కడ సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం రామ్ కి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి సెక్యూరిటీ సిబ్బందికి , ఇతర అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రామ్కి సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు. లారస్ పరిశ్రమలో జాతీయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే ఫార్మసిటీలో ఉన్న అన్ని పరిశ్రమలలో యాజమాన్య ప్రతినిధులు పరిశ్రమలో ఉన్నత






అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించి దేశభక్తిని చాటుకున్నారు. పరవాడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు జాతీయ జెండా ఆవిష్కరించి సిబ్బందికి చేశారు. వాడ చీపురుపల్లి హైస్కూల్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామానికి చెందిన కుంద్రపు శ్రీనివాస్, మధు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మెరిట్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ ఉత్సవాలు



**అచ్చుతాపురం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం చీమలపల్లి గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకుంటూ, స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన వీరయోధుల కృషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు, చీమలపల్లి గ్రామ సర్పంచ్ సియ్యాద్రి బుజ్జి జెండాను ఎగరేసి ఉత్సాహభరిత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.వి.ఎస్. శర్మ, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ సియ్యాద్రి భైరయ్య నాయుడు, ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి జాగారపు అప్పలనాయుడు, జనసేన నాయకులు పైల రామనాయుడు, మామిడి శివప్పారావు, జనపల నూకరాజు, పీ. గిరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకులకు సత్కారం



**దేవరాపల్లి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన 11 మంది యువతి, యువకులను దేవరాపల్లి ఎస్ఐ వి. సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. విద్యార్థులు, యువత ఉద్యోగాలు సాధించిన యువకులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఐ అన్నారు. స్టేషన్ సిబ్బంది నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ కొప్పాక అరుణ్ కుమార్ (బి.కింతాడ), పినబోయిన శివప్రసాద్ (బి. కింతాడ), అన్నం శ్రీను (బి. కింతాడ) గేదెల గణేష్ (దేవరాపల్లి), చప్పగడ్డి అరుణ్ కుమార్ (ఏ కొత్తపల్లి), దాసరి రమేష్ (కాశీపురం), వాడ్రాస్ దేముడు నాయుడు (రైవాడ), గంగాధర్ మహేశ్వరి (వేచలం), కొరతం కృష్ణవేణి (సమ్మెద)లను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. తమ ప్రతిభను గుర్తించి సత్కరించిన ఎస్ఐకు నూతన కానిస్టేబుల్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్బిఐలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** ఎస్ బి ఐ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్బిఐ హెచ్ ఎల్ సి 2 ఏజీఎం కే మల్లికార్జునరావు మాజీ సైనికు ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఎందరో మహనుభావుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని దేశ అభివృద్దిలో ప్రతి ఒక్కరి బాధ్యతతో మరింత సమర్ధంగా ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. వ్యక్తులుగా ప్రతి ఒక్కరు శక్తివంతమైన ఆదర్శాలు, భావాలతో దేశంలోని పలు సమస్యలను సమర్ధంగా పరిష్కరించవచ్చునని పేర్కొన్నారు. తమ హెచ్ ఎల్ సి 2 లో అందరూ చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎస్బిఐ అంటే ప్రపంచంలోనే ఒక బ్రాండ్ అని వాటిని ఎప్పుడు మొదటి స్థానంలోనే ఉంచాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు చేసిన కర్ర సాము పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులను ఏజీఎం కె మల్లికార్జునరావు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి వాటి విజేతలకు బహుమతులను అందజేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట కనోస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ మతయాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ సంతాన, మేనేజర్ సిస్టర్ తంకం,పిఈటి శ్రీను,స్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 54 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

### రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్.





**నర్సీపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో 54 అడుగుల జాతీయ జెండాను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ , కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ గారు మాట్లాడుతూ, క్షత్రియ పరిషత్తు ఆధ్వర్యంలో నర్సీపట్నం కు మణిహారంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు పార్కు . 54 అడుగుల జాతీయ జెండా స్థాపనకు కృషిచేసిన క్షత్రియ పరిషత్తు అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త రాయల్ రిసార్ట్స్ అధినేత గణపతి రాజు సూర్య బంగారాజును (బంగారం ) ను క్షత్రియ పరిషత్ సభ్యులను విజయ్ అభినందించారు. ఈరోజు నర్సీపట్నం ఎంట్రన్స్‌లో ఇంత పెద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేసి ఆవిష్కరించడం ఒక శుభదినం అని తెలిపారు. మహావీరుడు అల్లూరి సీతారామరాజు నడిచిన భూమిపై పుట్టడం మన అదృష్టమని అన్నారు. ప్రతి విద్యార్థి. దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను వారి చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివిన బి.ఆర్. అంబేద్కర్ ఆ రోజుల్లోనే పెద్ద యూనివర్సిటీలో చదివిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేశారు. ఈరోజు ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకుంటూ పరిపాలన సాగిస్తున్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల గురించి విద్యార్థులు, నేటి యువత తప్పనిసరిగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మనకు దగ్గరలోనే ఉన్న కృష్ణదేవపేటలోని అల్లూరి సమాధి వద్దకు వెళ్లి ఆయన చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావులు చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించారని అన్నారు. నర్సీపట్నంలో స్వర్గీయ డాక్టర్ సుధాకర్ పేరు మీద అత్యుత్తమ లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నట్లు తెలిపారు. డాక్టర్ సుధాకర్ నర్సీపట్నంలోనే మత్తు వైద్య నిపుణుడిగా ఎంతోమందికి సేవలందించారని, కోవిడ్ సమయంలో కూడా ఆయన సేవలు విశేషమని చెప్పారు. ఆ లైబ్రరీ స్థాపనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. అందరూ ఈ కార్యక్రమానికి పుస్తకాలు ద్వారాగా చేయూతనివ్వాలని కోరారు. 2016 నుండి నర్సీపట్నంలో అన్నపూర్ణ అక్షయపాత్ర ద్వారా చింతకాయల పద్మావతి పేదలకు అన్నదానం చేస్తున్నారని, ఏ రోజు కూడా ఎవరినీ డబ్బులు అడగలేదని వివరించారు. నర్సీపట్నంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ కారణంగా డ్రైనేజీలు బ్లాక్ అవుతున్నాయని చెప్పారు. నర్సీపట్నంలో ట్యాంక్ బండ్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందని, ఇది లంబసింగి వచ్చే ప్రతి టూరిస్ట్ చూడదగ్గ విధంగా ప్రత్యేకంగా ఉంటుందని అన్నారు. చెరువు మధ్యలో భారీ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వలన దేశానికి మేలు చేసిన వారమవుతామని విజయ్ అన్నారు. క్షత్రియ పరిషత్ అధ్యక్షులు గణపతి రాజు సూర్య బంగారు రాజు మాట్లాడుతూ నర్సీపట్నం ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఈరోజు చిరకాలం గుర్తుండిపోయే ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎంతో కృషి మాకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు వారి కుటుంబ సభ్యులు విజయ్ కు క్షత్రియ పరిషత్తు తరపున ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

# మహిళలకు వరం - స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం

**- జిల్లాలో పథకాన్ని ప్రారంభించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం రూరల్, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకంని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని సింగుపురం గ్రామంలో జెండా ఆవిష్కరించి, సింగుపురం నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులో మహిళలతో కలిసి స్వయంగా ప్రయాణించారు. ప్రయాణం సందర్భంగా మహిళలతో ముచ్చటించిన మంత్రి, జీరో ఫేర్ టికెట్లు స్వయంగా అందజేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా ఐదు రకాల బస్సుల్లో (పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ) మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామన్నారు.

"సమాజంలో సగభాగం అయిన మహిళల గౌరవం, ఆర్థిక సాధికారత పెంపు ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి మహిళలతోనే సాధ్యమని భావించి, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళల సాధికారతకు పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు.

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అవకాశాలుగా మలుచుకుంటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలలో 90 శాతం నెరవేర్చామని, మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం తమ మహిళా సంక్షేమపట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనమన్నారు.

ఆర్టీసీ బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శ్రీ శక్తి పథకం అమలకు రాష్ట్రవ్యాప్తంగా 8,450 బస్సులను సిద్ధం చేసినట్లు తెలిపారు. సంవత్సరానికి సుమారు రెండు వేల కోట్ల వ్యయం కానుందని వెల్లడించారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెంపు, ఆర్టీసీ ఖాళీ స్థలాలను వినియోగించి ఆదాయ మార్గాలు పెంచే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సహాయ కలెక్టర్ డి. పృథ్వీరాజ్, ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందం రెడ్డి, ఆర్డీవో సాయి ప్రత్యూష, ఆర్టీసీ డి.సిలు ఎల్.ఎస్. నాయుడు, ఎడిసీ పి. మురళీధర్, పి.వి.ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా టెక్కలి జనసేన పార్టీ కార్యాలయం లో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన కణితి కిరణ్. ఈ కార్యక్రమం లో కోటబొమ్మాళి మండల అధ్యక్షులు శపాగోటి అనిల్ కుమార్ మరియు నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత దేశ సార్వభౌమత్వ స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి



**టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలం తొలుసూరుపల్లి గ్రామంలో ఉన్న రామకృష్ణ మఠం వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తూ దేశభక్తి గీతాలను అలపించారు భారత దేశ సార్వభౌమత్వ స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని మండల మఠం అధ్యక్షుడు నూక కనకారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిగిలిపల్లి పురుషోత్తం ఠాగూర్, డాక్టర్ రాజశేఖర్ ,వేణుగోపాలరావు, సుభాష్, మెండ ధనుంజయ, హనుమంతు ఆనందరావు, సత్తారు రవి బాబు, సిగిలిపల్లి మదన్ కుమార్,ఎండ తిమ్మారావు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ.. అభయం ఫుడ్ బ్యాంక్

**3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అభయం ఫుడ్ బ్యాంక్**

**టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** ఆకలితో అలమటించే అభాగ్యుల




కొరకు అభయం యువజన సేవా సంఘం వారు స్థాపించిన అభయం ఫుడ్ బ్యాంక్ మూడు వసంతాలు పూర్తిచేసుకుని నాల్గవ వసంతం లోకి అడుగుపెట్టిందని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిత్యఅన్నదాన కార్యక్రమం అనేది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగుతుందని ఈ మూడేళ్లలో ఈ ఫుడ్ బ్యాంక్ కొరకు సుమారు 22 లక్షల రూపాయలు ఖర్చు అయిందని, ఇంతటి మహత్కరకార్యానికినికి సహకరించిన అన్నదాతలందరికీ అభయం యువజన సేవా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. నేటి అన్నదాత అయినటువంటి అనిత,విలియమ్స్ దంపతులు తన కుమార్తె అశ్విత చేతులమీదుగా అన్నదానం చేశారు. నిత్యం సరైన సమయానికి ఆహార పదార్థాలు అందిస్తున్న కార్మికులకు సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమం లో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సంఘ సభ్యులు యన్ సింహాచలం, అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణాచారి, జగదీష్ పోరిడ పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేటి తరానికి ఆదర్శం



**కోటబొమ్మాళి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేటి తరానికి ఆదర్శం అని, మహాత్మగాంధీ, సర్ధార్ వల్లబాయ్‌పటేల్, పండిత్‌నెహ్రూ వంటి ఎందరో మహాను బావులు పోరాటాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ అందేలా కృషిచేయాలని మండల పరిషత్ అద్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం అవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి వీరు పూలమాలలు వేసి నివాలులర్పించి అనంతరం జాతీయజెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అలాగే మేజరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావుజాతీయ జెండాను అవిష్కరించి విద్యార్ధులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే కోర్టు అవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వాణి,స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సత్యన్నారాయణ, స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, నాయకులు, కార్యకర్తలుతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. కాగా శారదగోవిందరాజులు బోయిన జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బోయిన గోవిందరాజులు అద్వర్యంలో పార్టీ జెండాను అవిష్కరించి విద్యార్ధులకు స్వీట్స్ పంపిణీ చేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, సచివాలయాల్లో జాతీయ జెండాను అవిష్కరించారు.

## అత్యుత్తమ విద్య ద్వారానే గౌరవం లభిస్తుంది



**నర్సీపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం 26వ వార్డు గచ్చపు వీధి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. పద్మావతి గారు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినులు పలు పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి విజయ్ గారు, పద్మావతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ గారు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు నడయాడిన భూమి మీద మనం జీవించడం అదృష్టమని అన్నారు. మన దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులు స్వాతంత్ర్య సమరయోధులని తెలిపారు. విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని, దానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. ఆయన ప్రపంచ ప్రసిద్ధ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివారని, ముఖ్యంగా విద్యార్థులంతా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కొలంబియా యూనివర్సిటీ వంటి అత్యున్నత విద్యాసంస్థల్లో చదవాలన్న కోరిక కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట మాధవి, ఇతర ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**డుంబ్రిగుడ, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఆ శాఖ సిబ్బంది జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బి ఈశ్వరి జెండావిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ త్రివేణి జండా ఆవిష్కరించారు. కేజీబీవీ, జి టి డబ్ల్యూ గర్ల్స్ ,గవర్నమెంట్ హైస్కూల్, బాలుర ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఆ పాఠశాల చైర్మన్లు జెండావిష్కరించారు. డుంబ్రిగూడ, కీల్లో గూడ పీహెచ్సీలో వైద్యాధికారులు పి రాంబాబు, నజీబ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.బాలికల పాఠశాలలో విద్యార్థులు వివిధ సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కేజీబీవీ, బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక మండల ఎంఈఓ 2 బీబీ నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంఈఓ ఎస్ సుందర్రావు, ప్రధాన ఉపాధ్యాయులు సునీత, ప్రభుదాస్, కేజీబీవీ ఎస్ ఓ కే భవాని, విబి కృష్ణారావు,ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, సర్పంచ్ వి వెంకట్రావు, ఎంపీటీసీ ఎం గీత, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దేవరాపల్లి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు దేశభక్తి గీతాలను ఆలపించారు. వాడ వాడల స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు వైభవంగా జరిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వి. సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పిటిసి కర్రి సత్యం, సచివాలయం వద్ద సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఉమ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెనుగుపూడి గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్, బేతపూడి కస్తూరిబా బాలిక విద్యాలయంలో సర్పంచ్ చల్లా లక్ష్మి, ప్రత్యేక అధికారిణి సిహెచ్. భువన మాధురి, రైవాడ అతిథి గృహం వద్ద జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, స్థానిక పిఎసిఎస్ భవనం వద్ద అధ్యక్షులు పూడి సత్యారావు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. పలుచోట్ల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి లక్ష్మీనారాయణ,ప్రజా గాయకులు కాటపల్లి అప్పారావు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి.

కేజీబీవీలో ఆకట్టుకున్న పిరమిడ్ ప్రదర్శన.. మండలంలోని బేతపూడి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలోను, తిరిగిపొడి గురుకుల పాఠశాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఎస్ఓ సీహెచ్ భువన మాధురి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు, నృత్యాలు, పిరమిడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకంలో ఆహారం కలుషితం.

### విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి షోకాజ్ నోటీసులు చేసిన ఎంఈఓ



**నర్సీపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** గతంలో కేజీబీవీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రిపాలైన సంఘటనలు మరిచిపోక ముందే నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 12 తారీఖు మంగళవారం రోజున పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం విద్యార్థులకు పెట్టే ఆహారంలో విష పదార్థాలు కలిసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మధ్యాహ్నం భోజనంలో గుడ్లుతో తయారుచేసిన ఆహార పదార్థంలో ఎండిఎం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉప్పుకు బదులుగా చీమల మందు కలిపినట్లు తెలిసింది. ఉప్పుకు బదులుగా విషపదార్థాలు కలపడంతో ప్రమాదం ఉత్పన్నమైనది. ఆహారాన్ని రుచి చూచిన సిబ్బంది విషపూరితంగా మారిన ఆ కూ రను ముందుగా గుర్తించి విద్యార్థులకు పెట్టకుండా పక్కన పెట్టేసి కొత్తగా తయారు చేసి పెట్టడంతో ప్రమాదం తప్పిందని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తూట్లు పొడిచారు. ప్రమాదం గమనించకపోతే వందలాది మది విద్యార్థులు ప్రాణాలకి ప్రమాదం ఉండేదని అంటున్నారు. ఎండిఎం సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపించింది. ముందుచూపు లేకుండా సుమారు 360 మంది గల విద్యార్థులు ఆహారం తిని ఉంటే ఎంతోమందికి ప్రాణ నష్టం జరిగి ఉండేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేదని పలువురు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయమై నర్సీపట్నం ఎంఈఓ 2 నాగేంద్ర ను వివరణ కోరగా స్కూల్లో జరిగిన సంఘటన యదార్థమని ఆలస్యంగా తెలిసిందని. జరిగిన సంఘటనను మాకు తెలియపరచలేదని.గోప్యంగా ఉంచారని తెలిపారు. డీఈఓ ద్వారా విషయం తెలుసుకొని స్పందించామని డీఈవో ఆదేశాల మేరకు బాధ్యులైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు. ఎంఈఓ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు ఎలా బదులు ఇవ్వాలనే దానిపై ప్రధానోపాధ్యాయుని. రిటైర్డ్ ఉపాధ్యాయులతో కలిసి మంతనాలు జరిపారు.

## కూచిపూడి భరతనాట్యం కళా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

### ప్రగడ నాగేశ్వరరావు




**మునగపాక, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మునగపాకలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి కూచిపూడి, భరతనాట్యం కళా పోటీలను ఎపి రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కళలు మనుగడ సాగించడానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కళాభివృద్ధికి దాతలు, కళాకారులతో పాటు ప్రేక్షకుల ప్రోత్సాహం అవసరమని అన్నారు.కళలను ప్రోత్సహించడం అంటే కళలను ఆదరించడం, వాటి అభివృద్ధికి కృషి చేయడం. దీనిలో వివిధ కళా ప్రక్రియలను ప్రోత్సహించడం, కళాకారులకు మద్దతు ఇవ్వడం, కళా ప్రదర్శనా కార్యక్రమాలను నిర్వహించడం వంటివి ఉంటాయన్నారు. కళలు ప్రజల జీవితాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,తమ పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు కూడా సినిమాలలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వారేనన్నారు.

మునగపాక గ్రామం అని, సామాజిక విద్యావంతులు ఉన్న గ్రామం మునగపాక అని, నాటికలు అంతరించిపోయే కాలంలో నాటకాలకు పునర్జీవం పోస్తూ, నాటక రంగాన్ని ఎందుకు తీసుకెళ్తున్నారని, క్రీడలు మరియు కలలను ప్రోత్సహిస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమరశెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు, పెంటకోట విజయ్, టెక్కలి పరశురాం, ఆడారి శ్రీకాంత్, మల్ల జోగారావు, ఎల్లపు భాస్కరరావు, దాడి శివ జనసేన,టీడీపీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరులు త్యాగాలు మరువలేం

## ఎంపీపీ కూర్మినాయుడు



సారవకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: సారవకోట మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం వద్ద జూనియర్ కళాశాల వద్ద ప్రాథమిక ఆసుపత్రి వద్ద ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా జాతీయ జెండా పతాస్కవిష్కరణ శుక్రవారం చేశారు భారతదేశానికి స్వాతంత్రం రావడానికి గత దేశభక్తి నాయకులు వారిచేసిన త్యాగాల పోరాట ఫలితమే మనకి ఈ స్వాతంత్రం దక్కి ఫలాలను పొందుతున్నామన్నారు వారు త్యాగమూర్తులు ఆశయాలకు అనుగుణంగా వారి అడుగుజాడల్లో నడుచుకుని వారి కలలను నెరవేర్చే దిశగా మనందరం నడుచుకోవాలని కోరారు ఆ త్యాగమూర్తులు లేనిచో మనకు ఈ భారతదేశ స్వాతంత్రము వచ్చేది కాదని కొనియాడారు ముందుగా దేశభక్తి నాయకులుత్యాగమూర్తులైన మహాత్మ గాంధీ టంగుటూరి ప్రకాశం పంతులు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్ తహసిల్దార్ కే విజయలక్ష్మిపిఓపిఆర్డి ప్రభాకర్ వైద్యులు ఎల్ సౌమ్య కళాశాల ప్రిన్సిపాల్ వి సుశీల్ కుమార పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి అనిల్ కుమార్ ఏఎస్ఐ కృష్ణారావు ఈ కార్యాలయం ల సిబ్బంది పాల్గొన్నారుపోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అనిల్ కుమార్ జాతీయ జెండా పత ఆవిష్కరణ నిర్వహించారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జాతీయ జెండా పతవిష్కరణ వైస్ ఎంపీపీ గునుపురం రామారావు మహాత్మా గాంధీ స్మారక శాఖ గ్రంథాలయంలో స్థానిక సర్పంచ్ శంకర్ బాబు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు మహాత్మా గాంధీ విగ్రహానికి వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు విశ్రాంత ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు గ్రంథాలయ అధికారి జయ నాగేశ్వరరావు సిబ్బంది రామకృష్ణ మాజీ సర్పంచ్ ప్రతినిధి లోకి షణ్ముఖరావు గ్రంథాలయ నిత్య పాఠకులు విశ్రాంత ఉపాధ్యాయులు బుచ్చి ఆర్ ఢిల్లీ శ్వరరావు తదితరులు పాల్గొన్నారుకేజీబీవీ పాఠశాలలో జాతీయ జెండా పతావిష్కరణచేశారు అవలింగి జెబిటీ పాఠశాల వద్ద జాతీయ జెండా పటాస్ కరుణ నిర్వహించారు ఇదే మాదిరిగా మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలు వద్ద నాయకులు అధికారులు పాల్గొనిఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## స్కూల్ ఫస్ట్ విద్యార్థికి సైకిల్ పంపిణీ



ఆమదాలవలస, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ వైస్ ఎంపీపీ వండాన ఉదయ్ కుమార్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమదాలవలస మండలం నిమ్మతొర్లాడ జడ్పీ హైస్కూల్లో ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ ర్యాంక్ సాధించిన సోమరాజు రాజ్యలక్ష్మి కి శుక్రవారం స్వర్గీయ వండాన తవిటినాయుడు జ్ఞాపకార్థం సైకిల్ ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్లో ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందించడం వలన వారిలో పట్టుదల పెరిగి మరింత చదువుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి, నీటి సంఘం అధ్యక్షులు పొట్నూరు కొండయ్య, నక్క అప్పారావు, మహేష్, రాంప్రసాద్, వెంకట్రావు, చైర్మన్ సీతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: భారతీయ విద్యా కేంద్రం వారి విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాలలో నరసన్నపేట మాజీ ఉప సర్పంచ్ కోరాడ చంద్రభూషణం గుప్తా జాతీయ పతాకావిష్కరణ చేశారు. జాతీయ నాయకుల గొప్పతనాన్ని తెలియజేస్తూ, విద్యార్థి దశలో క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, అలాంటి విద్యతోపాటు దేశాభివృద్ధికి పాటుపడే వ్యక్తులను తయారు చేసే కేంద్రం విజ్ఞాన భారతి పాఠశాలలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నానాజీ గాడ్దే , చింతు పాపారావు, దాదాజీ ఏక్నాథ్ మగర్ , ప్రస్తుతం జర్మనీలో ఎంఎస్సీ %జూ.ప్రం% చేస్తున్న పూర్వ విద్యార్థి సంతోష్ కుమార్ గాడ్దే, పాఠశాల ప్రధానాచార్య, ప్రబంధ కారిని కమిటీ , ఉపాధ్యాయ సిబ్బంది, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నరసన్నపేట విభాగం, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరైతిరి. ఈ కార్యక్రమంలో పిల్లల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తదుపరి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చే బహుమతి ప్రధానం చేయడం జరిగినది.

## నేడు సమర యోధుల త్యాగ ఫలితమే ఈ స్వేచ్ఛ



టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: సమర యోధుల త్యాగ ఫలితమే నేడు ఈ స్వేచ్ఛ భారతం అని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ విస్మరించజాలని సమర యోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా భారతమని అన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, నియోజవర్గ ఇంచార్జి అన్నిపు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శాసన పూరి శ్రీను,స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు, ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు,ఆకుల ప్రకాష్ రావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కామేశ్వర్ రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జర్నీ పరమేశ్వర రావు, మాజీ పారా మిలిటరీ సైనికులు తేజేశ్వరరావు, జోగారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి నూతన విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం



సారవకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: చోడ సముద్రం గ్రామం ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్ద చొడసముద్రం గ్రామ ఐక్యత సేవాసంఘం ఈ పాఠశాల వద్ద సరస్వతి దేవి విగ్రహం నిర్మించి శుక్రవారం మండల స్థాయి అధికారులు చే ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు 40 మందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగాపుస్తకాలు పెన్నులు ఇతర వస్తువులు కిట్లు తో మరియు మిఠాయిలుపంపిణీ చేశారు ముందుగా మండల స్థాయి అధికారులు ఎంపీడీవో మోహన్ కుమార్ తహసిల్దార్ కే విజయలక్ష్మి ఎంఎఓ ఎంవి రమణ విద్యార్థులు ఎలా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలో దేశభక్తి పట్ల దేశ ప్రజలు పట్ల క్రమశిక్షణ పట్ల విద్య పట్ల ఉపాధ్యాయులు పట్ల తల్లిదండ్రులు పట్లపెద్దలు పట్ల దేశభక్తి పట్ల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ సంఘం స్థాపించి పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో గతంలో నిర్వహించారు ఇంకా మరెన్నో కార్యక్రమాలు భవిష్యత్తులో నిర్వహిస్తారు ఆపదలో ఉన్న వారి పట్ల వైద్య సహాయాలు నగదు తో పాటు సేవా కార్యక్రమాలు అందించారు ఈ కార్యక్రమానికి తహసిల్దార్ కే విజయలక్ష్మి ఎంపీడీవో మోహన్ కుమార్ ఎంఎఓ ఎంవి రమణ విశ్రాంత ఉపాధ్యాయులు చిన్నాల మాధవరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు సంఘ సభ్యులు వరుదు జనార్దన్ రావు సురవు ఈశ్వరరావు స్వరూపు రమేషు రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సి ఆర్ పి గా టీ ప్రసాదరావు



సారవకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: సారవకోట మండలం ఆలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో ప్రస్తుతం సిఆర్పి గా విద్యా శాఖలో పనిచేస్తున్న తీడ ప్రసాదరావు కు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడు సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ సంపత్ రావు శశిభూషణరావు శ్రీకాకుళం తన కార్యాలయం వద్ద నాలుగవసారి ఉత్తమ అవార్డు తన చేతుల మీదుగా ఇచ్చారు ప్రసాదరావు గత 12 ఏళ్లగా ఈ విధులు నిర్వహిస్తున్నారు. సేవలే గుర్తింపనిస్తాయని తెలియజేశారు ఎంఈఓ ఎం వి రమణ ఎంఈఓ 2 కె భూలక్ష్మి తోటి సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల గురించి యువకులు తెలుసుకోవాలి

## :ప్రజాస్వామ్యంలో సదుపాయాలు ముఖ్యం కాదు

## దేశానికి సమర్థవంతమైన పాలన ముఖ్యం

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**అమరావతి, నర్సీపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యం ద్వారా మనకు స్వేచ్ఛ లభించినా, ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను తెలుసుకుని, ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తూ సమాజాభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి సి. హెచ్. అయ్యన్నపాత్రుడు గారు సూచించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ, ఆగస్టు 15వ తేదీ సాధారణమైన రోజు కాదని, అది మనకు స్వేచ్ఛను అందించిన శుభదినమని పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది కోట్లాది ప్రజల కలలు సాకారమైన రోజే స్వాతంత్ర్య దినమని చెప్పారు. ఈ స్వేచ్ఛకు మూలం నిరాహార దీక్షలు, ఇరుకైన జైళ్ల గదుల్లో బంధించబడి చేసిన పోరాటాలు, అనేకమంది చేసిన ప్రాణత్యాగాల ఫలితమని గుర్తుచేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామ రాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వంటి మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా నేటి యువత స్వాతంత్ర్య యోధ్యమ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పీకర్ సూచించారు. ప్రజాస్వామ్యానికి సదుపాయాలు ముఖ్యం కాదని, సమర్థవంతమైన పాలననే ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ప్రజా సమస్యా సభలో చర్చించబడాలని, ప్రతి కొత్త విధానం ప్రజల శ్రేయస్సు కోసమే ఉండాలని, అదే మన లక్ష్యమని తెలిపారు. నేటి యువత స్వాతంత్ర్య పోరాట చరిత్రను అధ్యయనం చేసి, ఆనాటి త్యాగధనులను స్మరించుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన అసెంబ్లీ సమావేశాలకు కొంతమంది ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్పీకర్ అన్నారు. ఇకనైనా ప్రతి సభ్యుడు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె. రఘురామ కృష్ణ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, పలువురు ఉప కార్యదర్శులు, అధికారులు, అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** పాయకరావు పేటలో వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బృందావనం మండల పరిషత్ ఆదర్శ పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు,మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,మలిపెద్ది రమణ,పెదిరెడ్డి నాగ వెంకటరమణ,ఆది రాజన్,వేములపూడి అప్పారావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రావికమతం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలో చినపాచీల హైస్కూల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ బంటు మణి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఎస్. జయశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, సర్పంచ్ కోమటి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మునగపాక, ఆగస్ట్ 15, మేజర్‌న్యూస్:** భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పి ప్రసాదరావు, మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎం సోమరాజు, టిడిపి కార్యాలయం వద్ద కర్రీ సాయి కృష్ణ, పెంటకోట విజయ్ , వైసీపీ కార్యాలయం వద్ద కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్, జనసేన కార్యాలయం వద్ద టెక్కలి పరుశు రాం,మునగపాక సచివాలయంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, మూలపేటలో బీసెట్టి గంగ అప్పల నాయుడు, నాగులపల్లి పి ఎస్ ఎస్ వద్ద చైర్మన్ ఎల్లపు భాస్కరరావు, హై స్కూల్ వద్ద పొలమరశెట్టి నూకాలయ్య, వాడ్రాపల్లి జోగినాయుడు మాస్టర్ గ్రంథాలయం వద్ద పథకం శెట్టి రామ జోగినాయుడు, అరబుపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, నాగులపల్లి పాల సంఘం వద్ద దొడ్డి బుజ్జి, జండా ఆవిష్కరణ చేసి ప్రసంగించారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మాడుగుల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె రమాదేవి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు %శ్రీ%ముందుగా అందరికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు జాతీయ గీతాన్ని ఆలపించారుఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు ఎందరో ఉన్నారని ఈరోజు సాధారణమైన రోజు కాదని మనకు స్వేచ్ఛనిచ్చే రోజని ఆయన అన్నారు అనేకమంది చేసిన ప్రాణ త్యాగాల వల్లే మన స్వతంత్రం సంపాదించుకున్నామని అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మువ్వన్నెల జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వంటి ఎందరో మహనీయులు చేసిన ఉద్యమాలు త్యాగాలు వలన మనం స్వతంత్రం సంపాదించారని ఆయన మరోసారి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రమాదేవి డిప్యూటీ తహసిల్దార్ ఎం రాజా ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకట రాజారాం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు జలాశయం రిజర్వాయర్ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ కాశి బాబు ఆఫీస్ సిబ్బంది హై స్కూల్ టీచర్స్ గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ వరహాలు వార్డ్ మెంబర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రావికమతంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**రావికమతం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. బాల బాలికలు నుంచి వృద్ధుల వరకు స్వతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఎం. శ్రీనివాస్, రావిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎం. రఘువర్మ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అంబేద్కర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైలరాజు, జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్లో చైర్మన్ అప్పలనాయుడు, సచివాలయంలో సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎన్ సీతారామస్వామి, డిప్యూటీ తాసిల్దార్ జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లి మాజీ సర్పంచ్ మృతి



**దేవరాపల్లి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలోని వాకపల్లి మాజీ సర్పంచ్ వేపాడ కుమారి శుక్రవారం ఉదయం అకాల మరణం చెందారు.ఆమె గత కొద్ది రోజుల క్రితం ఒక్కసారిగా హార్ట్ ఎటాక్ రావడంతో వెంటనే హాస్పిటల్ కి తరలించినట్లు భర్త నరసింహనాయుడు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం చెందడం పట్ల గ్రామస్తులు ప్రచారం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ కుమారి అర్ధాంతరంగా చనిపోవడంతో ఆమె మరణ వార్త విని గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కొత్తూరు, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లో ఇండిపెండెంట్ వేడుకలు జరిగాయి. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో యం పిపి సవర సావిత్రి జాతీయ పతకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో యంపిపితో సహా యంపిడిఓ నీరజ, సూపరేండెంట్ బి వి యస్ ప్రసాదరావు, సిబ్బంది, యంపిటిసి లు, యన్ ఆర్ జి ఇ యస్ సిబ్బంది, కుట్టుశిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కె బాలకృష్ణ పతకాన్ని ఎగురు వేసి సందేశాన్ని ఇచ్చారు. కోపరేటివ్ సొసైటీ లో అధ్యక్షులు మాతల గాంధీ ఎగురు వేశారు. అగ్నిమాపక కేంద్రం లో ఫైర్ ఆఫీసర్ బుచ్చోడు, కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో హెచ్ యం వై గోవిందరావు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**పోలాకి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వివిధ రకాల క్రీడా పోటీలలో ప్రావీణ్యత పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇటీవల బాపట్లలో నిర్వహించిన పోటీలలో డిస్క్ త్రో బ్రాంచ్ మెడల్ సాధించిన విద్యార్థికి బహుమతులు అందజేశారు. ఆ విద్యార్థిని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అభినందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దండుపాటి ఎర్రయ్య, సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ బాల భాస్కర్ నాయుడు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిడి నీలం పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి విద్యా విహార్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**పలాస, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** పలాస మండలం రామకృష్ణా పురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి స్కూల్ స్థలదాత తర్లాన మంగయ్య కుమారుడు తర్లాన.రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, వైశ్యసంఘం అధ్యక్షులు డోకి నాగేశ్వరరావు,సమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డోకి నాగేశ్వరరావు,చార్టెడ్ అకౌంటెంట్ పివి. సతీష్, మల్లా శరత్, పూండి నూకరాజు,డోకి జగదీష్, ఉపాధ్యాయులు అనుదీప్, మురళిక్రిష్ణ,సూర్యతేజ తోపాటు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్





**పాతపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, తరతరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యతన్న ఎమ్మెల్యే ఎంజిఆర్. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ,సామాజిక సేవాభావం, పెంపొందించడం సమాజ అభివృద్ధికి అత్యవసరమని సూచించిన గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఘనంగా పాల్గొన్నారు.మొదటగా పాతపట్నం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో,మండల పరిషత్ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది త్యాగం, తపన,త్యాగధనుల ఆత్మబలం ఫలితం.మనం పొందిన ఈ స్వేచ్ఛను కాపాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.యువత సమాజ మార్పుకు ప్రధాన శక్తి.విద్య, క్రమశిక్షణ, సేవాభావం ద్వారా దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి" అని అన్నారు. ఈ వేడుకలలో స్థానిక ఎన్డీఏ కోటమి ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్ముల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం



**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముల త్యాగాల ఫలితంగా నేటి స్వతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని, ఎందరో మహనీయుల స్ఫూర్తి మనకి ఆదర్శం కావాలని, జాతీయోద్యమ నాయకుల ఆలోచనలతో ముందుకు సాగాలని కుల మత వర్గాలకు అతీతంగా భారతదేశ అభివృద్ధిలో పౌరులందరూ భాగస్వాములు కావాలని, నిరంతర రక్షణ బాధ్యత వహిస్తున్న దేశ జవానులకు, ప్రజలందరికీ తిండి గింజలు అందిస్తున్న రైతులకు సెల్యూట్ చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమేనని అన్నారు. దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలన్నారు. నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించి, వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయి. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారత దేశం చేరుతున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దాము. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యత అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు,%రాజూ% చైర్మన్లు, డైరెక్టర్లు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ సత్యనారాయణ, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం...



**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థులు సుమారు వందమందికి ఉచితంగా గొడుగులు, వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ సామాజిక మార్పుకు కృషి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. నరసన్నపేట పట్టణంలోని సభ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరము విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. వివిధ రంగాలలో సేవలందిస్తూ సామాజిక బాధ్యతగా తమ వంతు కృషి చేస్తున్న ముగ్గురు ప్రముఖ వ్యక్తులను ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సన్మానం చేశారు. వీరిలో ఒకరు బొమ్మాలి ఖగేశ్వరరావు సైన్యంలో పనిచేసే రిటైర్ అయిన ఈయన సామాజిక దృక్పథంతో కొంతమంది విద్యార్థులకు సైనిక శిక్షణ, వివిధ రకాల క్రీడా నైపుణ్యాలు, మెలుకువలు ఉచితంగా నేర్పిస్తూ తన వంతు కృషి చేస్తున్నారు. నిస్వార్థముగా సైనిక్ శిక్షణ అందిస్తున్నారు. రెండవ వారు నరసన్నపేట బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిని శ్రీమతి టెంకా సూర్య ప్రభ గత తొమ్మిది సంవత్సరాలుగా వసతి గృహ నిర్వహణలో, విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తూ, విద్యార్థులను సొంత పిల్లలులా తీర్చిదిద్దుతూ వసతి గృహం సొంత ఇల్లులా భావిస్తూ విద్యార్థుల అభ్యున్నతకు కృషి చేస్తున్న సూర్య ప్రభను ఘనముగా సన్మానించారు. యోగా శిక్షణతో గత 18 ఏళ్లగా ఎంతోమంది మానసిక శారీర ఆరోగ్యాలకు కృషి చేస్తూ, గో రక్షణ సామాజిక వికాసాల కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తూ, ఎంతోమంది విద్యార్థులకు దేశ విదేశాలలో యోగా శిక్షణ అందిస్తూ తన వంతు కృషి చేస్తున్న శ్రీమతి బంకుపల్లి సుమబాల ను ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మార్పు విజయ్ కుమార్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం..

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండంట్ వినీత, సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు



చింతపల్లి ఆగస్టు 15 మేజర్ న్యూస్:- దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు చిరస్మర ణీయమని చింతపల్లి సి ఆర్పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి వినీత, చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. స్థానిక సి ఆర్ పి ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆమె అతిథిగా పాల్గొన్నారు పోలీ సు శాఖ అధికారులు ఈ వేడుకలను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు తో కలిసి జాతీయ పతాకాన్ని ఆమె ఎగురవేశారు. ఈ క్రమంలో సిబ్బంది నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ దేశం కోసం ప్రాణాలర్పిం చిన త్యాగధనుల సేవలను, వారి త్యాగాలను ఈ సందర్భం గా గుర్తు చేశారు. మన దేశ చరిత్రలో నేడు మహత్తరమైన రోజన్నారు. 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిం దన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతా రామరాజు వంటి మరెందరో మహనీయుల త్యాగాల వల్లే మనం నేడు స్వేచ్ఛా వాయు వులు పిలుస్తున్నా మన్నారు. దేశానికి ఆ మహనీయులు చేసిన సేవలను ఈ సందర్భం గా గుర్తు చేశారు. స్వాతంత్ర్యం సాధించిన ఈ 79 ఏళ్ల చరిత్ర లో దేశం ఎంతో పురోభివృద్ధి సాధించిందని, మన స్వాతం త్ర్యాన్ని కాపాడు కునేందుకు, మరింత బలంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావా లని పిలుపునిచ్చారు. రక్షణ రంగంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. బోర్డర్లో రక్షణ దళం బలంగా ఉండబట్టే మనం ఎక్కడ స్వేచ్ఛ జీవితం గడుపుతున్నామని గుర్తు చేశారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిం దని, ఏ దేశానికి భారతదేశం తీసిపోదని సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా గతంలో మావో యిస్టుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఉగ్రంగి సోమలింగం సతీమణి ఉగ్రంగి కళ్యాణిని సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత, స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు ల సమక్షంలో దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా తన భర్త సోమలింగం మరణానికి కారణమైన నాటి దుర్ఘటనను గుర్తు చేసుకొని ఆమె కన్నీటి పర్యంతమ య్యారు. ఈ కార్య క్రమంలో స్థానిక సబ్ ఇన్స్ పెక్టర్ వి వెంకటేశ్వర రావు, ఎం. వెంకట రమణ లు, సిఆర్పిఎఫ్, ఏ పీ ఎస్పీ, సివిల్ పోలీస్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** శ్రీ రాంపురం పిఎసిఎస్ మరియు ఎస్ నరసాపురం హైస్కూల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, శ్రీ రాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కశింకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** కశింకోట మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి, ప్రజలకు విద్యార్థులకు స్వాతంత్రదినోత్సవ విశిష్టతను తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు పలు విన్యాసాలు నిర్వహించారు. ఇంకా జాతీయగీతాలు ఆలాపించారు. కశింకోట పోలీస్ స్టేషన్లో సిఐ అల్లుస్వామినాయుడు, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఉత్తమ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా సత్యం



**దేవరాపల్లి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవరాపల్లి చింతలపూడి సెక్షన్ కు అటవీ శాఖ అధికారిగా సేవలందిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి.సత్యం కు అల్లూరి సీతారామరాజు జిల్లా డీఎఫ్ఓ చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఉత్తమ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్గా అభినందిస్తూ సత్యం కు ప్రశంసా పత్రాన్ని డిఎఫ్ఓ అందజేశారు. తోటి సిబ్బంది, చింతలపూడి, దేవరాపల్లి గ్రామాల ప్రజలు సత్యంకు అభినందనలు తెలియజేశారు.

## ఏడుగురు పంచాయితీ కార్యదర్శులకు అవార్డులు




**రావికమతం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలో ఒకేసారి ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు అవార్డులు సొంతం చేసుకున్నారు. కొత్తకోట కార్యదర్శి జ్యోతిశ్వర రెడ్డి, జెడ్. బెన్నవరం కార్యదర్శి భాగ్యలక్ష్మి. దొండపూడి కార్యదర్శి పోలిరెడ్డి, అర్జాపురం కార్యదర్శి పి. సత్యారావు, మేడివాడ కార్యదర్శి దాలినాయుడు, గుడివాడ కార్యదర్శి శ్రీనివాసరావు, గర్ణికం కార్యదర్శి విజయ ,లకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పంచాయతీ అధికారి ఈ సందీప్ అవార్డులు ఇచ్చారు. ఇటీవల కాలంలో ఎండిఓ గా సీతారామస్వామి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మండలంలో అన్ని పంచాయతీల పరిధిలో పారిశుద్యం, త్రాగు నీరు, వీధి దీపాలు నిర్వహణ, పై తమను పరుగులు పెట్టిస్తున్నరన్నారు . ఈ కారణంగానే తమకు అవార్డులు లభించేయని అవార్డు గ్రహీతలు తెలిపారు.

## గ్రామని వార్షికోత్సవ వేడుకల్లో నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** గ్రామీణ యువజన మందిరం వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మరియు ఎలమంచి నియోజక వర్గ శాసనసభ్యులు సుందరపు విజయ ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాటికలకు మరియు కలలకు పుట్టినిల్లు మునగపాక గ్రామం అని, సామాజిక మరియు విద్యావంతులు ఉన్న గ్రామం మునగపాక అని, నాటికలు అంతరించిపోయే కాలంలో నాటకాలకు పునర్జీవం పోస్తూ, నాటక రంగాన్ని ఎందుకు తీసుకెళ్తున్నారని, క్రీడలు మరియు కలలను ప్రోత్సహిస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు, పిఏసిఎస్ చైర్మన్ లు విల్లూరి నర్సింగరావు, ఎల్లపు భాస్కరరావు, గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, దాడి శివ, సూరిశెట్టి అప్పలనాయుడు, దాడి అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సైనికులకు ఘన సన్మానం



**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, నరసన్నపేట ఎక్స సర్వీసెమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 84 మంది వివిధ హెూదాల్లో రిటైరయిన సైనికులకు దుస్సాలువ కప్పి, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమం లో,, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తంగుడు రత్నకుమార్, కార్యదర్శి, పొట్నూరు రమేష్,ట్రేజీరర్ కాసిన రమేష్, డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ, సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు దొంకాన రమేష్, కార్యదర్శి, దుప్పట్ల మురళి, కోశాధికారి, పంగ లక్ష్మణరావు లు ప్రసంగించారు. ఇదేవిధంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, నీట్ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మెరిట్ స్టూడెంట్స్ కు వారి తల్లితండ్రులు కు సైనికుల సంఘం పెద్దలు సన్మానించారు. ఇందులో భాగంగా సైనికులు లయన్స్ క్లబ్ కు జ్ఞాపిక నిచ్చి సత్కరించారు.

## శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో జన్మాష్టమి వేడుకలు...



**నరసన్నపేట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు శ్రీకృష్ణ గోపికల రూపంలలో హాజరయ్యారు. ఆటపాటలతో అలరించారు, శ్రీకృష్ణ జన్మాష్టమి, శ్రీకృష్ణ అవతారం విశేషాలను యాజమాన్య ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి సంస్కృతి సాంప్రదాయాలను గుర్తించాలని, సర్వ మానవ సమానత్వ భావనతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. అనంతరము నరసన్నపేట పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కరరావు , బోర రామారావు ,తర్ర సత్యనారాయణ , పాగొటి లక్ష్మీ , ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ఎంపీపీ చేతులు మీదుగా గ్రంథాలయం ప్రారంభోత్సవం



**సారవకోట, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** బద్రి గ్రామంలో యూత్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో స్వంత ఖర్చులతో గ్రామంలో గ్రంథాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించగా ఎంపీపీ కోరుకునే ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి శుక్రవారం ప్రారంభించారు గ్రంథాలయం అనేది విజ్ఞానాన్ని పెంచే భాండాగారం అని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని కోరారు ఎక్కడ ఈ గ్రంథాలయం నిర్మించే ప్రారంభించడం వలన స్థానిక విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా పలు పోటీ పరీక్షలకు అభ్యసించే దిశగా అర్హత సాధించే దిశగా అలవాటు పడతారు ప్రజలకు కొన్ని తెలియని విషయాలు కూడా ఈ గ్రంథాలయం వలన తెలుసుకుంటారు ఈ కార్యక్రమంలో బద్రి సర్పంచు లక్ష్మీపురం సర్పంచ్ పొదిలాపు కృష్ణారావు బద్రి మాజీ సర్పంచ్ మెండ సూరన్నాయుడు మాజీ ఎంపీటీ సి మెండ శ్రీపతి స్థానిక పంచాయతీ కార్యదర్శి మురళి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న టైక్వాండో కోచ్





**టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక క్రీడా వికాస కేంద్రంలో టైక్వాండో కోచ్ గా నర్సిపురం శేఖర్ విధులు నిర్వహిస్తున్నారు. అయితే 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అంకిత భావంతో విధి నిర్వహణ మరియు విశిష్ట సేవ చేసినందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా టైక్వాండో శేఖర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎంతోమంది టైక్వాండో క్రీడాకారులను శిక్షణ కల్పించి ఉన్నత స్థాయిలోకి తీసుకువచ్చినందుకు దానిని ప్రభుత్వం గుర్తించి నాకు ఈ ప్రశంస అవార్డు బహుకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మరింత కృషితో పని చేస్తానని రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మరెన్నో టైక్వాండో పతాకాలు సాధించి దేశ రాష్ట్ర జిల్లా గౌరవాన్ని పెంచుతానని ఈ సందర్భంగా ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా క్రీడా అధికారి డాక్టర్ కళ్లేపల్లి శ్రీధర్ రావు, మరియు స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## విక్టరీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**పాతపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు విక్టరీ పాఠశాలలో కడు వేడుకగా జరిగాయి. స్కౌట్స్ విద్యార్థుల పరేడ్ తో కవాతు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శంకర నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కరస్పాండెంట్ తారకేశ్వరరావు విద్యార్థులు విద్యతో బాటు వినయం ఉంటేనే అది శోభిస్తుందని అన్నారు.చదువు తో బాటు క్రీడాల్లోను రాణిస్తే శారీరిక, మానసిక ధృడత్వం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు అబ్బురపరిచాయి.చిన్నపిల్లలు పలు వేశధారణలతోఆకట్టుకున్నారు. తదుపరి ముందస్తు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఉపాధ్యాయులు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని వేశాలతో ఉట్టికొట్టే సన్నివేశం ఆనందోత్సాహలతో కనువిందు చేసారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మండలం పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజిత్ కుమార్ రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులు మీదుగా ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవాలందించిన పలు ప్రభుత్వశాఖల అధికారులకు అచ్చెన్నాయుడు శుక్రవారం శ్రీకాకుళంలో అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## మహాత్ముడి మార్గాలే నా జీవిత గమ్యాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** మహాత్ముడి మార్గాలే నా జీవత గమ్యాలని, నా చిన్నతనంలో మా తండ్రి రఘుపాత్రుని రంగనాధం 1940లో గాంధీ పిలుపు మేరకు ఉప్పుసత్యగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళారని గాంధీవాధి రఘుప్రాతుని వసంతకుమార్ అన్నారు. శుక్రవారం 17వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి గాంధీ అభిమాని కావటంలో గాంధీ పిలునిచ్చిన ఉప్పుసత్యాగహంలో పాల్గొని జైలుకు వెళ్ళారని, తరువాత ప్రభుత్వం గుర్తించి ఐదు ఎకరాల భూమిని కూడా మాకు ఇచ్చిందని వసంత్ తెలిపారు. గాంధీ ఆశయాలను నచ్చి ఆయన మార్గంలో పయనించాలని చిన్ననాడే అనుకున్నానని అప్పటి నుంచి తనకు తోసిన సహయం ప్రజలకు చేస్తున్నానని అయన తెలిపారు. ప్రతీ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డే, గాంధీజయంతి రోజులలో విద్యార్థులకు గాంధీ గురించి వివరించి ఆయన మార్గంలో పయనించాలని చెబుతుంటానని ఆయన తెలిపారు. కోటబొమ్మాళి పంచాయతీ కార్యాలయంలో సుమారు 30 సంవత్సరాలు ప్రైవేటు ఉద్యోగిగా పని చేసి ప్రజలకు తనకు త్రోచిన సహాయం చేశానని, కోటబొమ్మాళి పంచాయతీలో వసంతకుమార్ అంటే తెలియనివారు లేరని అన్నారు. ప్రతి ఒక్కరు గాంధీ మార్గంలో పయనించి గాంధీఅశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని ఆయన కోరారు.

## మహిళలకు ఉచిత బస్సుపథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న " స్త్రీ శక్తి " పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి ప్రారంభించిన పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు "స్త్రీ శక్తి" పథకాన్ని లాంఛనంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో పాతపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జిల్లా యంత్రాంగం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేయడం జరిగింది అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మరో కీలకమైన అడుగు వేసిందని, మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది కూటమి ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీలు నెరవేర్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని కొనియాడారు.కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రయాణభారం లేకుండా "స్త్రీ శక్తి" పథకాన్ని ప్రారంభించింది.ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులను కోరారు. మహిళలకు జీరో టిక్కెట్ ఇచ్చి బస్సును లో మహిళలతో ప్రయాణించి మహిళా సాధికారిక కుటుంబం పట్టుబడి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,ఆర్టీసీ అధికారులు,మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## చూచుకొండలో వివాహిత ఆత్మహత్య



మునగపాక, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: మండలం లో చూచు కొండ గ్రామానికి చెందిన ఆదారి సూరి నాగేశ్వరరావు తండ్రి చంద్ర రావు అని అసామీ మునగపాక పోలీస్ స్టేషన్ను వచ్చి తన భార్య అయిన సుశీలకు మానసిక స్థితి సరిగా ఉండదు అని ఆసుపత్రిలో కూడా చికిత్స పొందుతున్నట్లు కానీ ఈ దినము శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో ఫిర్యాది పొలం పనుల నిమిత్తం తన కుమారునితో వెళ్లినట్లు పని అనంతరం తన కుమారుడు ఇంటికి వెళ్లి చూసేసరికి ఫిర్యాదు భార్య ఇంటికి ఉన్న గేట్లు రెండు గడియలు పెట్టి లోపల ఫ్యాన్ తో ఉక్కు కు చీర కట్టి ఉరేసుకొని చనిపోయి ఉన్నట్లు ఫిర్యాదికి చెప్పగా వెంటనే ఫిర్యాదు ఇంటికి వెళ్లి ఫ్యాన్ ఉక్కు వేలాడుతూ చనిపోయి ఉన్న తన భార్యను చుట్టుపక్కల వారి సహాయంతో కిందకి దించి అనంతరం తగు చర్య నిమిత్తం మనకుపాక పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా మునగపాక ఎస్సై పి ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా నూకాలమ్మ ఆలయంలో కుంకుమ పూజలు



అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో బాలలయంలో ఉన్న అమ్మవారికి శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భముగా బాలాలయంలో ఉన్న అమ్మవారికి గాజులతో అలంకరణ చేశారు. మండపంలో సామూహిక మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి ఆలయ ధర్మకర్తలు దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణకు అవార్డు



రావికమతం, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ సూపర్వైజర్ కంచిపాటి సత్యనారాయణ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అనకాపల్లి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ లు సూపర్వైజర్ సత్యనారాయణకు అవార్డు ఇచ్చారు. హెల్త్ సూపర్వైజర్ గా ఉత్తమ సేవలో నిర్వహించడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్సకై వచ్చే రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది చైతన్యవంతులు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందెందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. వీటన్నిటినీ గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ సూపర్వైజర్ గా అవార్డును ప్రకటించారు.

## మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

### ( స్త్రీ శక్తి పథకాన్ని) ప్రారంభించిన హోం మంత్రి అనిత




అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: మహిళల అభ్యున్నతి కోసమే స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని, రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత అన్నారు. మహిళల చదువు, ఉద్యోగం, స్వయం ఉపాధికి ఈ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో స్త్రీ శక్తి పథకానికి అనకాపల్లి స్థానిక ఆర్టీసి డిపో వద్ద మంత్రి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ , జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారిని వి ప్రవీణా కలెక్టర్ కు ఉచిత ఆర్టిసి బస్సు టిక్కెట్లను తమ చేతులమీదుగా మంత్రి అందజేశారు. అనంతరం అదేబస్సులో కూటమి పార్టీల నేతలతో కలిసి అనకాపల్లి ఆర్టీసీ బస్ నుండి కొప్పాక బ్రిడ్జి వరకు మంత్రి ప్రయాణించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతుందని. బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం అన్నారు. మహిళా కండక్టర్ల రక్షణ కోసం కెమెరాలు ఏర్పాటు చేయించమని అన్నారు. బస్సుల్లో మహిళలతో పాటు పురుషులు కూడా ప్రాయాణించే సంఖ్య పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా ప్రజా రవాణా అధికారిని వి ప్రవీణా, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, వివిధ రాష్ట్ర గవర, గృహ నిర్మాణ సంస్థ, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్, మార్కుఫెడ్ కార్పొరేషన్ల చైర్మెన్లు మల్ల సురేంద్ర, బత్తుల తాతయ్య బాబు, పీలా గోవిందా సత్యన్నారాయణ, కర్రోతు బంగారరాజు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, చైర్మన్, మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



పరవాడ, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: ప్రముఖ నవరత్న కంపెనీ సింహాద్రి ఎన్టీపీసీలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు . సింహాద్రి ఎన్ టి పి సి హెచ్ ఓ డి సమీర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరైన స్వతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సంస్థ సిఐఎస్ఎఫ్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు .అనంతరం స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఎందరో త్యాగధనుల స్ఫూర్తికి స్వతంత్రం సిద్దించిందని అన్నారు. దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు అందరూ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు .అనంతరం సిఐఎస్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. వేడుకల్లో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను పంపిణీ చేశారు. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డు మెరిట్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఎన్టిపిసి ఉన్నతాధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు15, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో ఏర్పాట్లు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు పరేడ్ సమీక్షచేసారు. స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంధ సంస్థ లకు ప్రతిభాపురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల శకటాలను,స్టాల్స్ ను రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా లతో కలిసి తిలకించారు.శకటాలలో మొదటి బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డి ఆర్ డి ఎ) సొంతం చేసుకోగా, రెండవ బహుమతి జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) , మూడవ బహుమతి రవాణా శాఖ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,పరిశ్రమలు శాఖ ఎ పి ఐ ఐ సి సంయుక్తం గా సొంతం చేసుకున్నాయి. వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.పోలీస్ పెరేడ్ కమాండర్ గా పి. నాగేశ్వరరావు నాయకత్వం వహించారు.విద్యుత్ శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా విద్యాశాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, భూగర్భ గనులు శాఖ, జిల్లా క్రీడా సాధికార సంస్థ, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ సంస్థ, లీడ్ బ్యాంకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సూక్ష్మ నీటి సాగు పథకం శాఖలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారులు షేక్ ఆయిషా, వి వి రమణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీ ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల టతాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అనంతగిరి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: ఎం. పి. పి. స్కూల్ చెరుకుబిడ్డ లో మోడల్ ప్రైమరి ప్రాథమిక పాఠశాల చెరుకుబిడ్డ గ్రామం లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పుడిగి దేముడు యాజమాన్య కమిటీ చైర్మన్ అనిల్ కుమార్, పేసా కమిటీ అధ్యక్షులుశ్రీను పేసా కమిటీ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ గ్రామస్థులు దేముడు, శ్రీకాంత్ మరియు యూత్ మహిళలు పాల్గొన్నారు పాఠశాల సిబ్బంది విజయకుమార్ తనూజా విజయకుమారి గంగభవాని కళ్యాణ్ పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

### పలాసలో స్త్రీ శక్తి పథకం ప్రారంభం



**పలాస, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలకు రూపకల్పన చేశారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించేందుకు రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని ఎమ్మెల్యే శిరీష అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి తోటి మహిళలతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.అనంతరం కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలోనే కుమారులతో పాటు కుమార్తెలకు కూడా ఆస్తి హక్కు లో సమాన వాటా కల్పించి అత్తారింటిలో గౌరవం కల్పించిన పార్టీ టిడిపి ప్రభుత్వం అని అన్నారు.చదువు లో లేకపోయినా మహిళలు ఇంటికి ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను టిడిపి హయాంలో ఏర్పాటు చేసారని గుర్తు చేశారు.ఆ దిశగా ప్రతీ పథకానికి మహిళలను భాగస్వామ్యం చేయడమే చంద్రబాబు ఉద్దేశ్యం అని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం లో మహిళల కు ఏమి ఇచ్చారని ప్రశ్నించారు.విడతల వారిగా మద్యపానం నిషేదం అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కల్తీ మద్యం విక్రయాలు జరిపి అనేక మంది జీవితాలను చిన్నాభిన్నం చేసారని ప్రతి మహిళ గుర్తించాలన్నారు.పెళ్లి అయి కూడా ఒంటరి మహిళలకు పింఛను అందించాలని తన ప్రతిపాదనను కూడా సిఎం చంద్రబాబు అంగీకరించి వారికి పింఛను అందిస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం జిల్లా వరకే అని ఎన్నికలలో చెప్పినా రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అమలు చేస్తున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అందించి మహిళల గౌరవం కూటమి ప్రభుత్వం మరింత పెంచుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు,బడ్డ నాగరాజు.పి.విఠల్, సప్ప నవీస్,వజ్జ గంగాభవానీ,టంకాల రవిశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.స్థానిక మహిళల తో కలిసి ఒకే బస్సులో కలిసి ప్రయాణం చేస్తూ ఏపీలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కో పథకం అమలు చేస్తూ ముందుకు సాగుతోందని,నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం పొందొచ్చన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో దళిత నాయకుల



**కొటబొమ్మాలి, ఆగష్టు 15, మేజర్ న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల దళిత నాయకులు పూలమాల వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోకర్ జడ్డన్న, దువ్వారపు సింహాచలం, కూన మల్లేష్, అక్కురాడ సురేష్ పాల్గొన్నారు.

## వాకర్స్ గవర్నర్ మురళీధర్‌కు సేవా పురస్కారం



**శ్రీకాకుళం, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్-102 జిల్లా గవర్నర్ కొంక్యాన మురళీధర్‌కు సేవా పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా న్యాయమూర్తి జున్కెద్ అహ్మద్‌మౌలానా, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, నడుకుదిటి ఈశ్వరరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని శుక్రవారం ఆయన అందుకున్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు చెర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈయన నగరంలోని శాంతా కళ్యాణ్ అనురాగ నిలయం, ప్రశాంతి వృద్ధజనాశ్రమం, ఖ్యాతీ ఫౌండేషన్ వృద్ధాశ్రమం, మదర్‌థెరిస్సా హెూంలో వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ఆహార పదార్థాలు , బట్టలు, దుప్పట్లు, మందులు పంపిణీ కార్యక్రమంతో పాటు గ్రామీణ, గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లో ఉచితవైద్య శిబిరాలు నిర్వహణ, మహిళాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, విద్య, వైద్యంపై మహిళలకు అవగాహనా తరగతులు, బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణా తరగతులు, కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ ఉన్నంతకాలం వివిధ వర్గాలకు ఆహార పదార్థాలు పంపిణీ, కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధులు, దేశంలో పేరొందిన నేతల పేరిట విగ్రహాల ఆవిష్కరణలాంటి కార్యక్రమాలు మురళీధర్ చేపట్టారు. నాలుగు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మురళీధర్ జిల్లా యంత్రాంగం నుంచి పురస్కారం లభించడం పట్ల వివిధ రంగాల ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**హిరమండలం, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్, విద్యా శాఖ అధికారి, గ్రామపంచాయతీ, స్థానిక పోలీస్ స్టేషన్ మరియు ఇతర కార్యాలయాల్లో, 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో అధికారుల తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, చిన్నారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల పోలీసువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ భారత స్వరాజ్య సాధనకై మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకొని కొనియాడారు అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎంపీపీ ప్రతినిధి టీ తిరుపతిరావు, తెదేపా నాయకులు సుండి గోవిందరావు, మండల తహసీల్దారు, ఎంపీడీవో, విద్యాశాఖ అధికారి, పంచాయతీ అధికారి, వీఆర్వో సచివాలయ సిబ్బంది, మండల పోలీసు వారు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శ్రీకాకుళం, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ యూనివర్సిటీకి చెందిన ఐఐఐటీలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట ధన బాలాజీ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అమర వీరుల త్యాగ ఫలమని, మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవించడం వారి పోరాటం వల్లేనని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ శాంతియుత పోరాటంతో బ్రిటిష్‌ను ఓడించి స్వాతంత్ర్యం సాధించారని, మనం కూడా శాంతియుత దృక్పథంతో ఏదైనా సాధించగలమని అన్నారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానం, ఆచరణ ప్రతి భారతీయునికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ మునిరామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ గేదెల రవి, క్యాంపస్ -2 ఇంచార్జ్ సాగర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలితం "స్వేచ్ఛ స్వాతంత్రం"

### శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, ఆగష్టు 15, మేజర్‌న్యూస్:** మహనీయుల త్యాగఫలితమే భారతదేశమని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ మండలం, కిష్టప్పపేట, శ్రీకాకుళం స్థానిక మున్సిపల్ కార్యక్రమంలో మువ్వెనల జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ స్వాతంత్ర దినోత్సవం, శ్రీకాకుళం వజ్రోత్సవాలలో భాగముగా ప్రతీ ఇంటిపై మువ్వనల జెండా స్వేచ్ఛగా ఎగురుతున్నాయని, దేశ పౌరునిగా, నియోజకవర్గ శాసనసభ్యులుగా ఆనందంగా ఉందన్నారు. ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు కష్టఫలితమే భారతదేశమని, శ్రీకాకుళం జిల్లా ఏర్పడటంతో నగర సమరయోధులు త్యాగాలతో ఈ రోజు అంగరంగవైభవంగా వజ్రోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. అందరికీ మంచి రోజులు వస్తున్నాయని, రాష్ట్రాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూభాగం కావాలన్నారు. జిల్లా అభివృద్ధిలో శ్రీకాకుళం మున్సిపల్ శాఖాధికారులు, ముఖ్యంగా సుందరనగరంగా ఉంచటంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టనివన్నారు. రాత్రనక, పగలనక, ఎండనక, వాననక మీరు చేస్తున్న సేవలకు ఎంతచెప్పినా తక్కువేనని కొనియాడారు. మీ ఉద్యోగంలో భాగముగా ఆరోగ్యాన్ని సైతం పక్కన పెట్టి, ఎక్కువ సమయం కనిపించని సేవలు చేస్తున్నారని, ఆరోగ్యంతోపాటు, సరైన సమయానికి ఆహారాన్ని తీసుకోవాలని, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచటంతోనే మేమంతా స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్పపేట అధికారులు, విద్యార్థులు, మండల అధ్యక్ష బృందం, శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్, నగర అధ్యక్ష బృందం, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.